జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 09, ఏప్రిల్ 2025 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



# పటిష్ఠంగా 'పీ4'!

- ముఖ్యమంత్రి చైర్‌పర్సన్‌గా 'స్టేట్ లెవెల్ సొసైటీ'
- కలెక్టర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు 'మార్గదర్శి'లను గుర్తించాలి
- పీ4 సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, మహానాడు:** పేదరిక నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన 'జీరోపావర్టీ-పీ4' కార్యక్రమాన్ని విస్తృత పరిచేలా పటిష్ఠ వ్యవస్థను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. ఇందుకు సంబంధించి 'స్టేట్ లెవెల్ సొసైటీ'ని ఏర్పాటు చేస్తోంది. దీనికి ముఖ్యమంత్రి చైర్‌పర్సన్‌గా, డిప్యూటీ సీఎం వైస్ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. అలాగే సీఈవో, డైరెక్టర్ వారికి అనుసంధానంగా కాల్ సెంటర్, టెక్ టీమ్, ప్రోగ్రాం టీమ్, వింగ్ టీమ్ ఉంటాయి.

జిల్లా చాప్టర్‌కు జిల్లా మంత్రి చైర్‌పర్సన్‌గా, నియోజకవర్గ చాప్టర్‌కు ఎమ్మెల్యే చైర్‌పర్సన్‌గా, గ్రామ, వార్డు స్థాయిలో సెక్రటేరియట్ చాప్టర్లకు చైర్‌పర్సన్‌గా పంచాయతీ కార్యదర్శి, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు ఉంటారు. రాష్ట్ర స్థాయి సొసైటీ ఏర్పాటు, పీ4 పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రతి కలెక్టర్, మంత్రులు, ఎమ్మెల్యేలు మార్గ దర్శిలను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని చెప్పారు. దాతలు ఎవరెవరు ఎంత మొత్తం ఇచ్చారు. ఇంకెంత సాయం 'బంగారు కుటుంబాలు'కు అవసరం అవుతుంది వంటి విషయాలు అన్నీ వెబ్‌సైట్‌లో పొందుపర చడంతో పారదర్శకంగా ఉంటుందని, పీ4పై విశ్వాసం మరింత పెరుగుతుందని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

### 5 లక్షల బంగారు కుటుంబాల దత్తత లక్ష్యం

ఆగస్టు 15 కల్లా 5 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మార్గదర్శి, బంగారు కుటుంబాల నమోదు చేపడుతున్నట్టు సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇందుకోసం మిలాప్, డొనేట్‌కార్ట్, రంగ్‌దే సంస్థలు ప్లేయర్లుగా పీ4లో భాగస్వాములు అవుతున్నాయని తెలిపారు. దాతలు




కుటుంబాలను, మండలాలను, గ్రామాలను కూడా దత్తత తీసుకోవడంతో పాటు, నిధులు సమకూర్చేలా పీ4 రూపకల్పన చేశామన్నారు.

దాతలు తాము ఎవరికి ఆర్థికంగా సాయం చేయాలి అనుకుంటున్నారో ఆన్ లైన్ ద్వారా కూడా వారికి సాయం అందించే అవకాశాన్ని కల్పించామన్నారు. దాతలు ముందుగా పీ4 ప్లాట్ ఫామ్ ద్వారా లాగిన్ అవ్వడంతో ప్రక్రియ ప్రారంభమవుందని చెప్పారు. ఆగస్టు నాటికి ఈ నమోదు ప్రక్రియ పూర్తి చేసి కార్యరూపం దాల్చేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను నిర్దేశించారు. వచ్చే ఉగాది నాటికల్లా పీ4 కార్యక్రమం ద్వారా ఏడాది కాలంలో ఏం సాధించామనే దానిపై వార్షిక ప్రగతి నివేదిక విడుదల చేయాలని స్పష్టం చేశారు.

# 'పిఠాపురం వర్మ'కు దారేదీ?

(బీఆర్కే)

'ఎక్కడ నెగ్గాలో కాదు ఎక్కడ తగ్గాలో తెలిసినోడో గొప్పోడ'దన్నది.. పిఠాపురం ఎమ్మెల్యే కమ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హీరోగా నటించిన, 'అత్తారింటికి దారేది' సినిమా డైలాగ్. మరిప్పుడు అదే పిఠాపురం టీడీపీ మాజీ ఎమ్మెల్యే వర్మ కూడా ఆ సూత్రం పాటిస్తారా? లేదా? ఇదీ ఇప్పుడు హాట్‌టాపిక్.

నిజానికి కూటమి అధికారంలోకి వచ్చాక.. టీడీపీ నాయకత్వం-నాయకులకు సమన్వయం నెరిపి, ఎన్నికల ముందు కీలక ఆపరేషన్లు చేసిన చంద్రబాబు రాజకీయ కార్యదర్శి టిడి జనార్దన్‌కు, పవన్‌కు సీటు త్యాగం చేసిన మాజీ వర్మకు, జగన్‌పై ఐదేళ్లు అలుపెరుగని పోరాటం చేసిన మాజీ డీజీ ఏబీ వెంకటేశ్వరరావుకు, కాపులలో ఇమేజ్ ఉన్న వంగవీటి రాధాకు, టికెట్ దక్కకుండా పోయిన దేవినేని నెహ్రూకు పదవులతో పెద్దపీట వేస్తారని క్యాడర్ ఆశించింది. కానీ తొమ్మిదినెలలయినా వీరికి న్యాయం జరిగింది లేదు.

గుడ్డిలో మెల్ల మాదిరిగా.. అసలు టీడీపీ-జనసేన కంటే ముందుగానే, జగన్ సర్కారుపై ప్రాణాలు ఫణంగా పెట్టి పోరాడిన రఘురామకృష్ణంరాజుకు, మంత్రి లేదా స్పీకర్ పదవి ఇస్తారని ఆశించినప్పటికీ, డిప్యూటీ స్పీకర్‌తో సరిపెట్టారు. ఫలితంగా వీరిపై మరింత సానుభూతి పెరిగింది. అందువల్లనే వీరు ఎక్కడకు వెళ్లినా జనం పెద్ద సంఖ్యలో కనిపిస్తున్నారు.

అయితే వీరందరిలో అందరికంటే ఎక్కువ సానుభూతి పొందుతున్న నేత పిఠాపరం వర్మ. నిజానికి కూటమి గెలిచిన స్వయంగా పవన్ చొరవ తీసుకుని, తానే అన్నట్లు.. పిఠాపురంలో తన విజయానికి దోహదపడ్డ వర్మకు ఎమ్మెల్సీ లేదా కార్పొరేషన్ చైర్మన్ ఇప్పిస్తారని చాలామంది ఆశించారు. కానీ ఇప్పటివరకూ అది జరగకపోగా, ఆయన తన సోదరుడికి ఎమ్మెల్సీ పదవి ఇప్పించుకున్నారు. అప్పటి వరకూ బాగానే ఉంది.

కానీ నాగబాబు ఒక సందర్భంలో వర్మ నుద్దేశించి 'వాళ్ల ఖర్మ' అంటూ చేసిన వ్యాఖ్య మాత్రం, వర్మకు ప్రత్యర్థుల్లోనూ సానుభూతి సంపాదించి పెట్టింది. మళ్లీ తాజాగా నాగబాబు పిఠాపురం పర్యటనలో టీడీపీ-జనసేన కార్యకర్తల బాహాబాహీ. తర్వాత టీడీపీ కార్యకర్తలపై



కేసులు. మరిప్పుడు వర్మ ఏం చేస్తారు? ఏం చేయాలి? ఏం చేస్తే బాగుంటుంది? 'అత్తారింటికి దారేది' సినిమాలో పవన్ మాదిరి తగ్గుతారా? సమయస్ఫూర్తికి బదులు సమరం సాగిస్తారా? దానివల్ల ఆయన సాధించేదేమిటి? కోల్పోయేదేమిటి? ఇప్పుడు పిఠాపురం వ ర్మ కేంద్రంగా జరుగుతున్న చర్చ ఇది.

నేరుగా కాకున్నా.. పరోక్షంగానైనా పిఠాపురం వర్మ.. జనసేనానితో యుద్ధానికి కాలు దువ్వుతున్నట్టే కన్పిస్తోంది. పిఠాపురంలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే అదే రకమైన డౌట్లు వస్తున్నాయి. పిఠాపురం సెగ్మెంట్లో వర్మకు బలం ఉంటే ఉండొచ్చు.. అందులో ఎవ్వరికీ ఎలాంటి సందేహాలు లేవు.

కానీ పవన్ కల్యాణ్ లాంటి మాస్ ఇమేజ్ ఉన్న నేతతో.. అది కూడా టీడీపీకి మిత్రపక్షంగా ఉన్న ఓ పార్టీ అధినేతతో నేరుగా యుద్ధానికి దిగేటంతటి రేంజికి పరిస్థితిని తెచ్చుకోవడం వర్మ రాజకీయ భవిష్యత్తుకే ఇబ్బందని చర్చ ఏపీ రాజకీయాల్లో జరుగుతోంది.

దాదాపు ఇదే రకమైన అభిప్రాయం తెలుగుదేశం వర్గాల్లో కూడా వ్యక్తమవుతోంది. గతంతో పోల్చుకుంటే వర్మ విషయంలో టీడీపీ అధిష్టానం.. కేడర్లో సాఫ్ట్ కార్నర్ నెమ్మదిగా తగ్గుతోందనే చర్చ మొదలైంది.

అతి సర్వత్రా వర్జయేత్ అన్నట్టుగా.. ఒకసారి.. రెండుసార్లు వరకు ఫర్వాలేదు కానీ.. ప్రతి విషయంలోనూ అదే పనిగా పిఠాపురంలో జనసేనను వెంటాడుతూ రాజకీయం చేస్తే.. అధిష్టానం కూడా సీరియస్ అయ్యే ప్రమాదం లేకపోలేదనే భావన వ్యక్తమవుతోంది. ఈ సమయంలో తెలివిగా ఆలోచించాల్సిన వర్మ.. ఇగోలకు పోతున్నారా..? లేక పక్కనున్న వాళ్లు ఎవరైనా రెచ్చగొడుతున్నారా..? అనే టాక్ వినిపిస్తోంది.

ప్రస్తుత, భవిష్యత్తు రాజకీయాలను విశ్లేషిస్తే.. వర్మ సైలెంటుగా ఉండడం వర్మ రాజకీయ భవిష్యత్తుకే మంచిదంటున్నారు. ప్రస్తుతానికైతే.. టీడీపీ-జనసేన విడిపోవడమనేది కలలో మాట. ఇలాంటి పరిస్థితుల్లో పిఠాపురంలో మళ్లీ వర్మకు సీటు దక్కడం కూడా కలేనని చెప్పాలి. ఒకవేళ టీడీపీ-జనసేన విడిపోయి.. వర్మ ఆశించినట్టు టిక్కెట్టు దక్కినా.. అక్కడి నుంచి పోటీ చేసే పవన్ కళ్యాణ్ ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓడించ లేరు.

నా బలం సంగతి తెలీదా..

మిగతా.. 2లో

# ఆరోగ్య శ్రీ కొనసాగింపు

**విజయవాడ:** ఆరోగ్య శ్రీ సేవలను నెట్వర్క్ ఆస్పత్రులు నిన్న నిలిపివేయడంతో ప్రభుత్వం రంగంలోకి దిగింది. రూ.500 కోట్ల బకాయిలు తక్షణం చెల్లిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇవ్వడంతో సమ్మె విరమిస్తున్నట్లు నెట్వర్క్ ఆస్పత్రులు ప్రకటించాయి. దీంతో ఇవాల్టి నుంచి ఆరోగ్యశ్రీ సేవలు యథావిధిగా కొనసాగనున్నాయి. అటు ఈ నెల 10 తర్వాత ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్తో నెట్వర్క్ ఆస్పత్రుల ప్రతినిధులు చర్చలు జరపనున్నారు.



## ఏయూ శతాబ్ది ఉత్సవాలను
# ఘనంగా నిర్వహించాలి

- వర్సిటీకి పూర్వవైభవం తీసుకురావాలి
- ప్రపంచంలోనే టాప్-100లో ఏయూ నిలిచేలా లక్ష్యంగా పెట్టుకోవాలి
- ఉత్సవాల నిర్వహణపై వీసీతో మంత్రి లోకేష్ సమీక్ష

**ఉండవల్లి, మహానాడు:** ఎంతో ఘన చరిత్ర కలిగిన విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇందుకు

మిగతా.. 2లో



# వారికి ఉరే సరి!

- 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్ సమీపంలో రెండు పేలుళ్లు
- దిల్ సుఖ్ నగర్ బాంబు పేలుళ్లలో 18 మంది మృతి

**హైదరాబాద్:** దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లకు పాల్పడిన నిందితులకు ఉరిశిక్షే సరైందని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు మంగళవారం తుది తీర్పు వెలువరించింది. ఎన్ఐఏ కోర్టు తీర్పును సమర్థించింది. పేలుళ్లకు పాల్పడి అమాయకుల ప్రాణాలు తీసిన నిందితులు అక్తర్, జియా ఉర్ రహమాన్, యాసిన్ భత్కల్, తహసీన్ అక్తర్, అజాజ్ షేక్ లకు ఉరిశిక్ష విధించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు రియాజ్ భత్కల్ ఇప్పటికీ పరారీలోనే ఉన్నాడు.



2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్ సమీపంలో కొద్ది నిమిషాల వ్యవధిలోనే రెండు పేలుళ్లు జరిగాయి. మొదట బస్టాండ్ ఎదురుగా ఒక బాంబ్ పేలగా, అక్కడికి 150 మీటర్ల దూరంలో మరో పేలుళ్లు సంభవించింది.

మిగతా.. 2లో



## మీ ఉద్యోగాలు ఊడగొడతా..
# బట్టలూడదీస్తా!

- చంద్రబాబు మెప్పు కోసం పోలీసులు పని చేయొద్దు
- అలాంటి పోలీసులను ఏ మాత్రం ఉపేక్షించబోము
- వారిని ప్రజల ముందు దోషులుగా నిలబెడుతాం
- ప్రతి పోలీసు అధికారి ప్రవర్తనలో మార్పు తెచ్చుకోవాలి
- పూర్వపు బీహార్‌ను తలపిస్తున్న పరిస్థితులు
- వైయస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ ఫైర్

**రాప్తాడు:** శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో ఇటీవల దారుణ హత్యకు గురైన కురుబ లింగమయ్య కుటుంబాన్ని వైయస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా కొరవడ్డాయని, ఇక్కడి పరిస్థితులు పూర్వపు బీహార్‌ను తలపిస్తున్నాయని వైయస్సార్‌సీపీ అధ్మక్షుడు, మాజీ సీఎం శ్రీవైయస్ జగన్ చెప్పారు. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో కూటమి దౌర్జన్యానికి అంతు లేకుండా పోయిందని, ఎక్కడా ఏ మాత్రం బలం లేకున్నా గెల్చేందుకు ప్రయత్నించారని, ఆ దిశలోనే అన్ని చోట్లా యథేచ్ఛగా దాడుల పర్వకం

మిగతా.. 2లో

# ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్

- ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదు
- అనుముల ఇంటెలిజెన్స్ తో రాష్ట్రానికి చాలా ప్రమాదం
- అనుముల ఇంటెలిజెన్స్ రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోంది
- ప్రజలను మోసం చేయడమే అనుముల ఇంటెలిజెన్స్
- బీజేపీ డీఎన్ఏలోనే బీసీ, దళిత వ్యతిరేకత
- ఏప్రిల్ 11లోగా పూలే విగ్రహం ఏర్పాటుపై ప్రభుత్వం ప్రకటన చేయాలి
- అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటుకై ఇందిరా పార్కు వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దీక్ష



**హైదరాబాద్:** కంచా గచ్చిబౌలి భూముల విషయంలో చాలా ప్రమాదకరమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో ఫోటోలు రూపొందించారని ఆరోపిస్తూ కేసులు పెట్టడానికి ఉపక్రమిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో చాలా ప్రమాదముందని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని, ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదు..

మిగతా.. 2లో



# ఏపీలో 80 వేల కోట్లతో రిఫైనరీ

- కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి

**న్యూఢిల్లీ,మహానాడు:** పెట్రోలియం రంగంలో అనేక రాష్ట్రాల్లో పెట్టుబడులు వస్తున్నాయనీ.. అవకాశాలు వినియోగించుకోవడంలో ఆంధ్రప్రదేశ్, గుజరాత్, ఒడిశా రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి అన్నారు. ఏపీలో రూ.80 వేల కోట్లతో రిఫైనరీ రాబోతోందని వెల్లడించారు. గతంలో 27 దేశాల నుంచి ముడి చమురు దిగుమతి చేసుకునే వాళ్లం. ఇప్పుడు 40 దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. ముడి చమురు ధరలు తగ్గినప్పుడు కొనుగోలు చేసి.. ఎక్కువ నిల్వ చేస్తాం. ప్రస్తుతం ఒక్కో బ్యారల్ ముడి చమురు 60 డాలర్ల వరకు ఉంది అని కేంద్ర మంత్రి తెలిపారు.

## కియా పరిశ్రమలో
# భారీ చోరీ

- 900 కార్ల ఇంజిన్లు మాయం

**పెనుగొండ:** శ్రీసత్యసాయి జిల్లా మండలంలో భారీ చోరీ జరిగింది. జిల్లాలోని యర్రమంచి పంచాయతీ పరిధిలో ఉన్న కియా పరిశ్రమలో సుమారు 900 కార్ల ఇంజిన్లు మాయమయ్యాయి. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మార్చి 19న ఈ ఘటనపై కియా యాజమాన్యం పోలీసులకు

మిగతా.. 2లో




## 10 నుంచి రిజిస్ట్రేషన్లకు
# స్లాట్ బుకింగ్ విధానం

- ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు
- చట్టసవరణతో డబుల్ రిజిస్ట్రేషన్‌కు చెక్
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సమర్థవంతంగా సులువుగా, వేగవంతంగా, పారదర్శకంగా, అవినీతిరహితంగా మరింత మెరుగైన సేవలను అందించేందుకు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆధునీకరిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

ఇందులో భాగంగానే డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి నిరీక్షించే పనిలేకుండా కేవలం 10 నుంచి 15 నిమిషాలలోనే



రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకురాబోతున్నామని మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను మొదటి దశలో ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈనెల 10వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలులోకి తీసుకురాబోతున్నామని ప్రకటించారు.

హైదరాబాద్‌లోని ఆజంపుర, చిక్కడపల్లి, సంగారెడ్డి జిల్లా సదాశివపేట, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, వల్లభ్ నగర్, రంగారెడ్డి జిల్లా శంషాబాద్, సరూర్ నగర్,

మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 09, ఏప్రిల్ 2025 ‖



## ఏయూ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి..
అవసరమైన సహాయ, సహకారాలను అందిస్తామని చెప్పారు. ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల నిర్వహణ, యూనివర్సిటీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై వైస్ ఛాన్స్ లర్ జీపీ రాజశేఖర్ తో ఉండవల్లిలోని



నివాసంలో మంత్రి లోకేష్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ ఏడాది ఈ నెల 26వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల ప్రారంభ వేడుకను నిర్వహించనున్నట్టు వీసీ వివరించారు.

1926లో ఆంధ్ర యూనివర్సిటీని స్థాపించారు. 2026, ఏప్రిల్ 26వ తేదీ వరకు ఏడాదిపాటు ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ విజన్ ను వీసీ జీపీ రాజశేఖర్ ఆవిష్కరించారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఎంతో చరిత్ర కలిగిన ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఘనంగా నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. విశ్వవిద్యాలయానికి పూర్వవైభవం తీసుకురావాలన్నారు. క్యూఎస్ ర్యాంకింగ్స్ లో ఆంధ్ర యూనివర్సిటీ టాప్-100లో స్థానం పొందడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలోనే యూనివర్సిటీల్లో ఖాళీలను భర్తీచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్(ఏపీఎస్ సీహెచ్ఈ) ఛైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి, కాలేజియేట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నారాయణ భరత్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## 'పిఠాపురం వర్మ'కు దారేదీ?

మొదటి పేజీ తరువాయి..
ఇండిపెండెంటుగా గెలిచిన వ్యక్తిని అని వర్మ భావిస్తే.. అది పప్పులో కాలేసిన ట్లేనని అంటున్నారు. ఇండిపెండెంటుగా అంతగా బలం లేని నాటి టీడీపీ అభ్యర్థిని ఓడించి.. తాను గెలవడం వేరు.. పవన్ను ఓడించడం వేరనే విషయాన్ని వర్మ గుర్తించకుండా.. తనకేదో అపారమైన బలం ఉందని అంచనా వేసుకుంటే ఎలాగనే చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. ఒకవేళ వర్మ అంచనా వేసుకున్న విధంగా బలమున్నా.. అది పవన్ కళ్యాణ్ను ఓడించడానికి సరిపోతుందేమో కానీ.. తాను గెలవడానికి ఎంత మాత్రమూ కలిసి రాదనేది ఖాయం అంటున్నారు. అసలు వర్మ పొలిటికల్ ఫ్యూచర్ బ్రైటుగా ఉండాలంటే పిఠాపురం రాజకీయాల నుంచి వర్మ నిష్క్రమించడం బెటర్ అంటున్నారు. ఈ క్రమంలో పరిస్థితులకు తగ్గట్టు తెలివిగా వ్యవహరించకుండా.. మొండిగా వర్మ వెళ్లడం కరెక్ట్ కాదనే విశ్లేషణలు వస్తున్నాయి.

ఇక పార్టీలో కూడా వర్మ వైపు బలంగా నిలబడే వారు ఎవరైనా ఉన్నారా..? వర్మ ఫీలింగ్సును అధిష్టానం వద్ద ప్రస్తావించి.. ఒప్పించే వారు ఎవరైనా ఉన్నారా..? అంటే లేరనే సమాధానమే వస్తుంది. తూర్పు గోదావరి జిల్లాలో వర్మకు అండగా నిలిచి.. వర్మకు అధిష్టానం వద్ద ఓ ఇమేజ్ వచ్చేలా చేయడంలో యనమల రామకృష్ణుడు చాలా ప్రధాన పాత్ర పోషించారు.

ఇప్పుడు యనమలకు కూడా పార్టీలో పెద్దగా ప్రాధాన్యత లేదు. ఈ టైంలో వర్మ రాజకీయ ప్రాప్తకాలజ్ఞతను ప్రదర్శించకుండా మొండిగా పోతే ఎలాగనేది ఓ చర్చ. ఏదో ఓసారి ఇండిపెండెంటుగా గెలిచినంత మాత్రాన మళ్లీ స్వతంత్రంగా పోటీ చేస్తా.. గెలిచేస్తాననేది కేవలం అపోహేనంటున్నారు. 2014 ఎన్నికల్లో టీడీపీ గెలిచే పరిస్థితులు ఉన్నాయి.

అప్పటికే వర్మ టీడీపీ అభ్యర్థిగా ప్రొజెక్ట్ అయి ఉన్నారు. కాబట్టి.. అక్కడి నుంచి వర్మ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినా గెలిచారు. అదే వర్మ 2019 ఎన్నికల్లో ఓడిపోలేదా..? అంటున్నారు. వర్మకు అంత బలమే ఉంటే.. 2019 ఎన్నికల్లో కూడా గెలిచి ఉండాల్సింది కదా అంటున్నారు.

23 మంది గెలిచినప్పుడు.. వర్మ ఎందుకు ఓడిపోయారని ప్రశ్నిస్తున్నారు. స్థానికంగా వర్మ మంచి లీడరే.. కానీ టీడీపీ అనే ప్లాట్ ఫారం ఉండి తీరాల్సిందేననే విషయాన్ని గుర్తెరిగి రాజకీయం చేయాల్సిన అవసరం వర్మకే ఉందనే చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది.

త్వరలో నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది. వర్మ తెలివిగా ఆలోచిస్తే.. కొత్తగా ఏర్పడే నియోజకవర్గాల్లో తనకు అనుకూలంగా ఉండే వాటిని ఎంచుకుని.. అక్కడ టిక్కెట్ సంపాదించుకోవచ్చు. వర్మ లాంటి లీడరుకు టిక్కెట్ ఇవ్వడానికి కూడా పార్టీ అధినాయకత్వం కచ్చితంగా అంగీకరిస్తుంది. ఈ తరహాలో ఆలోచించకుండా.. ఇగోలకు పోయి వ్యవహారాన్ని రచ్చ చేసుకుంటే నష్టపోయేది వర్మేనని గుర్తించాలనే భావన పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

## కియా పరిశ్రమలో భారీ చోరీ

మొదటి పేజీ తరువాయి..
ఫిర్యాదు చేసింది. కియా ప్రతినిధులు అధికారికంగా ఫిర్యాదు చేసిన తర్వాత పోలీసులు విచారణ ప్రారంభించారు. విచారణ కోసం పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. దీనిపై స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ దర్యాప్తు చేస్తోంది. కియా పరిశ్రమకు కంటైనర్ల ద్వారా కార్ల ఇంజిన్లు వస్తుంటాయి. ఈ క్రమంలో చోరీ జరిగిందా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వారికి ఉరే సరి!

మొదటిపేజీ తరువాయి..
ఉగ్రవాదులు టిఫిన్ బాక్సులో బాంబు పెట్టి ఈ దాడికి పాల్పడ్డారు.

దీంతో 18 మంది మరణించగా, మరో 130 మంది గాయపడ్డారు. ఈ కేసును దర్యాప్తు చేసిన ఎన్ఐఏ, ఇండియన్ ముజాహిద్దీన్ ఉగ్రవాద సంస్థకు చెందిన యాసిన్ భత్కల్ ను ప్రధాన నిందితుడిగా తేల్చింది. మరో ఐదుగురు ఉగ్రవాదులకు ఈ పేలుళ్లతో సంబంధం ఉందని నిర్ధారించి వారిని కోర్టు ముందు ప్రవేశపెట్టింది.

సుదీర్ఘ విచారణ తర్వాత నిందితులు ఐదుగురికి ఎన్ఐఏ కోర్టు ఉరిశిక్ష విధించింది. ఈ తీర్పుపై నిందితులు హైకోర్టును ఆశ్రయించారు.

## 10 నుంచి రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ విధానం

మొదటి పేజీ తరువాయి..
చంపాపేట్, పెద్దపల్లి జిల్లా రామగుండం, ఖమ్మం జిల్లా కూసుమంచి, ఖమ్మం (R.O), మేడ్చల్ (R.O), మహబూబ్ నగర్ (R.O), జగిత్యాల, నిర్మల్, వరంగల్ ఫోర్ట్, వరంగల్ రూరల్, కొత్తగూడెం, ఆర్మూర్, భువనగిరి, చౌటుప్పల్, నాగర్ కర్నూల్ మొత్తం 22 చోట్ల ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు.

సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ఒకేరోజు ఒకే సమయంలో ఎక్కువ దస్తావేజులు రిజిస్ట్రేషన్ కోసం సమర్పించడం వలన జరిగే జప్యాన్ని నివారించడానికి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ రోజు వారి పని వేళలను 48 స్లాట్లుగా విభజించడం జరిగిందన్నారు.

ప్రజలు నేరుగా registration.telangana.gov.in వెబ్-సైట్ ద్వారా తమకు అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని ఆ రోజు నిర్దేశించిన సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని వెంటనే వెళ్లిపోవచ్చన్నారు.

స్లాట్ బుక్ చేసుకోనివారికోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో ప్రతిరోజు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు, ఐదు వాక్ ఇన్ రిజిస్ట్రేషన్లను అనుమతిస్తారని, నేరుగా కార్యాలయానికి వచ్చిన వారికి ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ పద్ధతిలో దస్తావేజులు స్వీకరిస్తారని తెలిపారు.

## మీ ఉద్యోగాలు ఊడగొడతా.. బట్టలూడదీస్తా!

మొదటి పేజీ తరువాయి..
కొనసాగించిందని మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా పాపిరెడ్డిపల్లిలో మీడియాతో మాట్లాడిన ఆయన వెల్లడించారు.

ఈరోజు రాప్తాడులో జరిగిన ఘటనకు సంబంధించి ఈ ఇంటికి వచ్చి ఈ నియోజకవర్గంలో ఎందుకు ఈ ఘటన జరిగింది? ఎందుకు రాష్ట్రంలో ఈ పరిస్థితి నెలకొంది అన్నది ప్రతి ఒక్కరూ వాళ్ల గుండెలపై చేతులు వేసుకొని ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది.

ఇక్కడే లింగమయ్య భార్య ఉంది. తన భర్తను కోల్పోయిన బాధలో ఉంది. గత నెలలో రాష్ట్రంలో 57 చోట్ల ఉప ఎన్నికలు జరగాల్సి ఉండగా, 7చోట్ల చంద్రబాబుకు సానుకూల పరిస్థితి లేదు. మిగిలిన వాటిలో ఏకంగా 39 చోట్ల వైయస్సార్‌సీపీ గెలిచింది. వాటిలో చంద్రబాబుకు బలం లేదు. గెల్చిన వారంతా వైయస్సార్‌సీపీ సభ్యులే. ఫ్యాన్ గుర్తు గెల్చిన చోట చంద్రబాబుకు బలం లేదని తెలిసీ కూడా హింసను ప్రోత్సహిస్తూ, పోలీసులను తన వద్ద ఉన్న వాచ్‌మెన్ల కంటే హీనంగా వాడుకుంటున్నాడు.

ఒక చోట ఎంపీపీ పదవి పోతే ఏమవుతుంది? ఉప సర్పంచ్ పదవి లేకపోతే ఏమవుతుంది చంద్రబాబు?. తాను అధికారంలో ఉన్నాడు కాబట్టి, సంఖ్యాబలం లేకపోయినా ముఖ్యమంత్రిని అన్న అహంకారంతో లా అండ్ ఆర్డర్‌ను పూర్తిగా ధ్వంసం చేశాడు.

### రామగిరి మండలంలో ఏం జరిగింది?:

ఇదే రామగిరి మండలంలో ఎంపీపీ ఎన్నికకు సంబంధించి 10 మందికి గాను 9 మంది వైయస్ఆర్‌సీపీ ఎంపీటీసీలు గెలిచారు. ఇక్కడ ఎంపీపీ స్థానానికి నోటిఫికేషన్ వస్తే ఏ పార్టీకి ఎంపీపీ పదవి వస్తుంది? అయినా కూడా ఎందుకు ఇక్కడ చంద్రబాబు స్థానిక ప్రజాప్రతినిధులను రెచ్చగొట్టి చివరకు వైయస్సార్‌సీపీ సభ్యులను ప్రలోభపెట్టారు? వీళ్లంతా కోర్టుకు వెళ్లి తమకు ప్రాణ హాని ఉందని నోటీసులు తెచ్చుకున్నారు?



కోర్టు ఆదేశాలతో 8 మంది ఎంపీటీసీలను తీసుకువస్తుంటే మధ్యలో పోలీసుల రక్షణలో ఓటు వేయాల్సి ఉండగా, రామగిరి ఎస్ఐ సుధాకర్ వీళ్ల కాన్వాయ్‌లోకి వచ్చి ఆయన ఫోన్ నుంచి ఎమ్మెల్యేతో వీడియో కాల్ చేయించి మాట్లాడించారు. భారతమ్మ అనే ఎంపీటీసీ సభ్యురాలి అమ్మానాన్నను వీడియోకాల్‌లో చూపించి బెదిరించారు. ఆమె కన్నీరుమున్నీరుగా ఏడ్చింది. ఒక ఎస్ఐ చేసే పనేనా ఇది?

ప్రలోభాలకు లొంగకపోవడంతో, ఇక ఎన్నిక జరగకుండా కోరం లేదంటూ వాయిదా వేయించారు. ఇదే ఎస్ఐ ఎంపీటీసీలను టక్కు నియోజకవర్గం పెనుకొండకు తీసుకెళ్లి బైండోవర్ చేశారు. అక్కడికి మా నాయకులు తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి, ఉషాశ్రీ చరణ్ వెళ్తే వీరిద్దరిపై కేసులు నమోదు చేశారు. అసలు వాళ్లు చేసిన తప్పేంటి? మా పార్టీకి చెందిన ఎంపీటీసీలను కిడ్నాప్ చేస్తుంటే అడ్డుకోవడం తప్పా? అందుకు వారిపై కేసులు పెడతారా?.

ఇన్ని చేసినా టీడీపీ గెలువదు కాబట్టి మండలంలో భయాందోళనకు గురి చేసేందుకు గత నెల 27, 28 తేదీల్లో జయచంద్రారెడ్డి ఇంటిపై దాడి చేశారు. కురుబ లింగమయ్య ఆ దాడిని అడ్డుకున్నారు. ఎంపీటీసీలను భయాందోళనకు గురి చేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదు. 28వ తేదీ లింగమయ్య కొడుకుతో కలిసి బైక్‌పై వెళుంటే దాడి చేశారు. కర్రలు, రాళ్లు, మచ్చు కత్తి తీసుకెళ్లి లింగమయ్యపై దాడి చేశారు. ఆ దాడిలో లింగమయ్య తల పగిలిపోయింది. ఈ సందర్భంగా ఏకంగా బేస్‌బాల్ బ్యాట్ విరిగిందంటే, ఏ స్థాయిలో హింసించారనేది అర్థం చేసుకోవచ్చు.

### ఇవన్నీ చేయకపోవడం న్యాయమా? ధర్మమేనా?:

అయ్యా చంద్రబాబు మీరు చేస్తున్నది న్యాయమేనా? ధర్మమేనా? ఈరోజు రాష్ట్రం బీహార్ కంటే దారుణంగా తయారవుతోంది. సిగ్గు లేకుండా అరాచకాలు చేస్తున్నారు. లింగమయ్య హత్య కేసులో పోలీసులు కేవలం ఇద్దరిపై మాత్రమే కేసు పెట్టారు. ఈ కేసులో క్రియాశీలంగా వ్యవహరించిన రమేష్‌నాయుడిపై ఎందుకు కేసు పెట్టలేదు? వారంతా ఎమ్మెల్యే బంధువులు కాబట్టి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రెచ్చగొట్టిన వ్యక్తులను ఎందుకు కేసుల నుంచి తప్పించారు?

ఈ హత్యను ప్రోత్సహించిన ఎమ్మెల్యే, ఆమె కుమారుడిపై ఎందుకు కేసు పెట్టలేదు?. ఫిర్యాదు చేసినా కూడా పోలీసులు ఎందుకు పట్టించుకోలేదు? ఎస్ఐ సుధాకర్ వీడియో కాల్స్‌తో ప్రతి ఎంపీటీసీని ప్రలోభపెట్టారు. ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఆయన ఫోన్ రికార్డులు ఎందుకు పరిగణలోకి తీసుకోలేదు.

లింగమయ్య కొడుకుపై కూడా దాడి చేశారు. లింగమయ్య కొడుకు ఫిర్యాదు తీసుకోకుండా, లింగమయ్య భార్యకు చదువు రాదని ఆమెతో వేలిముద్రలు తీసుకున్నారు. పోలీసులు రాసుకున్న పేపర్‌పై భయపెట్టి వేలిముద్రలు బలవంతంగా వేయించుకున్నారు. కొడుకు స్టేట్‌మెంట్ తీసుకోలేదు.

### తప్పుడు కేసులతో వేధింపులు:

పోసాని కృష్ణమురళి నంది అవార్డు తీసుకోలేదు. కుల వివక్ష పాటిస్తున్నారని 2017లో స్టేట్‌మెంట్ ఇస్తే, ఇప్పుడు ఆయన్ను అరెస్టు చేసి నెల రోజుల పాటు జైల్లో పెట్టించారు. మాజీ ఎంపీ నందిగం సురేష్‌పై తప్పుడు కేసులు పెట్టి 105 రోజులు జైల్లో పెట్టారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై తప్పుడు కేసులు పెట్టి 55 రోజులు జైల్లో పెట్టారు. వీటన్నింటిలో పోలీసులు క్రియాశీల పాత్ర పోషిస్తున్నారు.

మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ టీడీపీ ఆఫీస్ దాడి ఘటనలో లేకపోయినా, ఆయన్ను కేసులో ఇరికించి ఇబ్బంది పెడుతున్నారు. ఇలా రాష్ట్రం మొత్తం మీద రెడ్‌బుక్ పాలన సాగిస్తున్నారు.

### ఆరోజు త్వరలోనే వస్తుంది:

అయ్యా చంద్రబాబు.. పజల్లో మంచి కార్యక్రమాలు చేసి మంచి పేరు తెచ్చుకొండి. సూపర్ సిక్స్ ఎందుకు అమలు చేయడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రశ్నిస్తున్న ప్రజలను దయా దాక్షిణం లేకుండా పోలీసులను ఉపయోగించుకుంటూ, ఎమ్మెల్యేలను ఊసిగొల్పుతూ రాష్ట్రవ్యాప్తంగా మీ దౌర్జన్యకాండ కొనసాగిస్తున్నారు. వీటన్నింటికీ తగిన బుద్ధి చెప్పే పరిస్థితి త్వరలోనే వస్తుంది.

### పోలీసులూ.. ప్రవర్తన మార్చుకొండి

ఇదే చంద్రబాబు, పోలీసులకు చెబుతున్నాను. చంద్రబాబు మెప్పు కోసం వాళ్ల టోపిలపై ఉన్న సింహాలకు సెల్యూట్ కొట్టకుండా చంద్రబాబు చెప్పినట్లు చేస్తే.. అలాంటి పోలీసుల బట్టలు ఊడదీసి ప్రజల ముందు దోషులుగా నిలబెడుతాం. మీ ఉద్యోగాలు ఊడగొడతాం. ప్రతి పోలీసు అధికారి మీ ప్రవర్తనలో మార్పు తెచ్చుకోండి. మీరు చేసిన ప్రతి పనికీ కూడా వడ్డీతో సహా చెల్లిస్తాం. అలాగే మిమ్మల్ని తప్పకుండా ప్రజల ముందు దోషులుగా నిలబెడతామని వైయస్ జగన్ హెచ్చరించారు.

## ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్

మొదటి పేజీ తరువాయి..
. ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్ అని విమర్శించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో కాదు.. అనుముల ఇంటెలిజెన్స్ తో రాష్ట్రానికి ప్రమాదం ఉందని ధ్వజమెత్తారు.

అనుముల ఇంటెలిజెన్స్ రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోందని, అనుదముల ఇంటెలిజెన్స్ పక్కకు జరిగితే తప్పా రాష్ట్రం బాగుపడే పరిస్థితి కనిపించడం లేదని స్పష్టం చేశారు. ప్రజలను మోసం చేయడమే అనుముల ఇంటెలిజెన్స్ అని, అనుముల ఇంటెలిజెన్స్ ను వాడి కులగణనను తప్పదోవ పట్టించి బీసీకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు.

అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంగళవారం నాడు ఇందిరా పార్కు వద్ద దీక్ష చేశారు. తెలంగాణ జాగృతి, యూనైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా ఈ దీక్షా కార్యక్రమానికి వేలాది మంది బీసీలు, ప్రజలు తరలివచ్చారు.

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.... దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పట్ల వివక్ష సాగుతుండడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. అయోధ్య రాముడి గుడి కడితే బీజేపీ ప్రభుత్వం గిరిజన మహిళ అయిన రాష్ట్రపతిని ఆహ్వానించలేదని, గిరిజన బిడ్డ రాష్ట్రపతి అయినా గౌరవం దక్కకపోతే పోరాటం తప్ప మనకు ఇతర మార్గమేముంది ? అని ప్రశ్నించారు. బాన్సువాడ ప్రాంతంలో ఒక చాయ్ దుకాణంలో రెండు గ్లాసుల పద్ధతి ఇంకా ఉండడం దారుణమని తెలిపారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన రెండు బిల్లుల స్థితి ఏమిటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. చట్టసభలు బిల్లులు ఆమోదించి నాలుగు వారాలైందని, ఆ బిల్లులు గవర్నర్ వద్దనే పెండింగ్‌లో ఉన్నాయా... లేదా రాష్ట్రపతికి పంపించారా ? అని అడిగారు. ఆ బిల్లులను ఆమోదించడానికి కేంద్రంపై ఒత్తిడి తేవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. బిల్లులు ఆమోదం పొందిన తర్వాత అన్ని పార్టీలను ప్రధాని వద్దకు తీసుకెళ్తామని సీఎం అన్నారని, కానీ ఇప్పటి వరకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లలేదని చెప్పారు.బీజేపీతో సీఎం రేవంత్ రెడ్డికి లాలూచి లేకుంటే ప్రధాని అపాయింట్ మెంట్ లభించేదని, బీజేపీని కాపాడడానికి కాంగ్రెస్ పార్టీ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లడం లేదని విమర్శించారు. దానికి బదులు ఢిల్లీలో తుఫేల్ ధర్నా చేశారని, ధర్నాకు రాహుల్ గాంధఈ వస్తారని ఊదరగొట్టారు కానీ చివరికి ఆయన రాలేదని చెప్పారు.

దేశంలో ఈబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలుతో 50 శాతం రిజర్వేషన్ పరిమితి తొలగిపోయిందని, కాబట్టి 50 శాతానికి మించి రిజర్వేషన్లు కల్పించినా కోర్టులు అడ్డుకోలేవని, ఈ రీత్యా బీసీ బిల్లుల ఆమోదానికి చిత్తశుద్ధితో కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తూ బీజేపీపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు.

కులగణన నివేదికను అసెంబ్లీలో పెట్టకుండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను వినియోగించి అధ్యయనం చేసిన తర్వాత రిజర్వేషన్ ఇస్తారంటా అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సమగ్ర కుటుంబ సర్వే వివరాలు వెబ్‌సైట్‌లో పెట్టామని, మరి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఆ ధైర్యం లేదు? అని ప్రశ్నించారు. 2011లో యూపీఏ హయాంలో దేశంలో కులగణన చేసినా ఇప్పటికీ వివరాలు వెల్లడించలేదని, తెలంగాణలో చేసిన కులగణన వివరాలను వెల్లడించలేదని ప్రస్తావించారు.

బీసీ కులగణన చేయబోమని బీజేపీ స్పష్టం చేసింది కాబట్టి ఆ పార్టీపై ఒత్తిడి చేయాలని అన్నారు. కులగణనపై అధ్యయనం పూర్తి చేసే వరకు మనం మాట్లాడవద్దని స్వతంత్ర అధ్యయన కమిటీ హెచ్చరించిందని, మీరెవరు మాకు హెచ్చరిక చేయడానికి అని నిలదీశారు. చిత్తశుద్ధి ఉంటే కులగణన నివేదికను అసెంబ్లీలో పెట్టాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 11లోగా పూలే విగ్రహం ఏర్పాటుపై ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో పూలే విగ్రహం పెడితే సమాజం స్ఫూర్తి పొందుతుందని అన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా విగ్రహం కోసం పోరాటం చేస్తామని తేల్చిచెప్పారు.

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, సాహిత్య అకాడెమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్, బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ , మాజీ బీసీ కమిషన్ మెంబెర్ కిషోర్ గౌడ్ , టీఎస్పీఎస్సీ మాజీ మెంబెర్ సుమిత్ర తనోబా, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముఠా జై సింహా , నివేదిత సాయన్న, ఆశిష్ యాదవ్ , బిఆర్యస్ గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్లు సామాల హేమ , సునీత , సరస్వతి ఆలకుంట హరి, లలిత యాదవ్ , బిఆర్యస్ గ్రేటర్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ రవీ యాదవ్ , సీనియర్ నాయకులు రోషన్ బాలు పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో యునైటెడ్ పులే ఫ్రంట్ కన్వీనర్ గట్టు రామ్ చందర్ రావు , కో కన్వీనర్ బొల్ల శివ శంకర్, అలకుంటల హరి , హమాలీ శ్రీను ,కొట్టాల యాదగిరి ,ఎత్తరి మారయ్య, గోపు సదనందు, విజేందర్ సాగర్ ,రాచమల్ల బాలకృష్ణ , సురేందర్, డి కుమారస్వామి , కోల శ్రీనివాస్ , నిమ్మల వీరన్న , మురళి , సాల్వాచారి, శ్రీహరి, డి నరేష్ కుమార్ , జంగమ పరమేశ్వరి, గురం శ్రవణ్, ఏల్చాల దత్తాత్రేయ, రామ్ కోటి, గొరిగే నర్సింహా , అశోక్ యాదవ్ ,లింగం శాలివాహన , పుష్ప చారి , మధు ,విజయ్ జితేంద్ర , కృష్ణమ చారి, గోవర్ధన్ యాదవ్ , నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ జాగృతి నాయకులు నవీన్ ఆచారి , శ్రీధర్ రావు, ప్రశాంత్ అనంతుల, మారేపల్లి మాధవి , అర్చన సేనాపతి , భాస్కర్ యాదవ్ , సంపత్ గౌడ్, అప్పల నరేంద్ర యాదవ్ , పసుల చరణ్, ఈగ సంతోష్ , పెంట రాజేష్ , నవీన్ గౌడ్ , రాము యాదవ్ , మనోజ్ గౌడ్ , ప్రవీణ్ ముదిరాజ్ , అభిలాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## బీసీ రిజర్వేషన్లు అసాధ్యమనే కాంగ్రెస్ దీక్షకు రాహుల్ వెళ్లలేదు

- జంతువధ కారకులపై కేసులు పెట్టాలి
- టూల్ కిట్ సాయంతో ఎదురుదాడి
- రేవంత్ విఫల సీఎం
- కాబట్టే కాంగ్రెస్ హైకమాండ్ జోక్యం
- రేవంత్ రెడ్డి కాంగ్రెస్ - బీజేపీ ఉమ్మడి ముఖ్యమంత్రి
- చంద్రబాబు కోసమే ఆదిత్యనాథ్‌ను నియమించారా?
- జూన్, జులై నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు
- టీడీపీ తర్వాత బీఆర్ఎస్ అతిపెద్ద పార్టీ
- డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ నిర్ణయాల తెలంగాణపై ప్రభావం
- కేటీఆర్ మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చిట్‌చాట్

హైదరాబాద్: రాష్ట్రంలో నెగెటివ్ పాలసీలు, నెగెటివ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. మాజీ సర్పంచ్ నుంచి మాజీ సీఎం వరకు కేసులెలా పెట్టాలని చూస్తున్నారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంలో మేం లేము. హెచ్‌సీయూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్ అని మేము అనొచ్చు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ఏఐ వీడియోల పేరుతో తప్పించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందన్నారు.

కేసుల ఉపసంహరణ సరిపోదు.. జంతువధ కారకులపై కేసులు పెట్టాలి. సోషల్ మీడియాలో మాపై ఎదురుదాడి చేయిస్తున్నారు. భారీగా ఖర్చు చేసి టూల్ కిట్ సాయంతో ఎదురుదాడికి పాల్పడుతున్నారు. బీసీ



రిజర్వేషన్లు అసాధ్యమనే కాంగ్రెస్ దీక్షకు రాహుల్ గాంధీ వెళ్లలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్ చేశారు.

రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతుల్లోనే ఉంటుంది. ఒకరు చెప్పులు మోస్తే.. ఇంకొకరు బ్యాగులను మోస్తున్నారు. 16, 17 నెలలైనా మంత్రివర్గాన్ని విస్తరించుకునే పరిస్థితి లేదు. ఇన్నిసార్లు ఢిల్లీ వెళ్లినా ఒక్క రూపాయి కూడా రాలేదు. మీనాక్షి నటరాజన్ సచివాలయంలో సమీక్షలు చేస్తున్నారు. రేవంత్ విఫల సీఎం కాబట్టే కాంగ్రెస్ హైకమాండ్ జోక్యం చేసుకుంటుంది.

నాకు దక్కనిది ఎవరికీ దక్కకూడదని రేవంత్ ఆలోచిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల వెనుక వేల కోట్ల బాగోతం ఉంది. కంచ గచ్చిబౌలి భూముల వెనుక బీజేపీ ఎంపీ కూడా ఉన్నారు. వేల కోట్ల రూపాయాల బాగోతం 2,3 రోజుల్లో చెబుతా. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ బీజేపీ ఉమ్మడి ముఖ్యమంత్రి. దేశంలోని పవర్ ఫుల్ సీఎంల్లో రేవంత్ నంబర్ వన్‌గా ఉండాలి అని కేటీఆర్ అన్నారు.

గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడి జలదోపిడీ జరుగుతోంది. భూకంపం, భారీ వరద వచ్చినా మేడిగడ్డ చెక్కు చెదరలేదు. కేసీఆర్‌పై కోపంతో నీళ్లు వదిలేశారు.. పంటలు ఎండుతున్నాయి. ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా పెట్టుకున్నారు.

ఆదిత్యనాథ్ దాస్ గతంలో ఏపీ తరపున వాదించారు. ఆదిత్యనాథ్ దాస్ నియామకం ఏపీ ప్రయోజనాల కోసమా? ఏపీ, చంద్రబాబు కోసమే ఆదిత్యనాథ్‌ను నియమించారా? కృష్ణాలో అన్ని జలాశయాలు నిండాయి. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పంటలు ఎండుతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ విధానాల ప్రభావం తెలంగాణలోని ఫార్మా, ఐటీ రంగాల ఎగుమతులపై ఉంటుందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో తెలంగాణ వృద్ధి రేటు గణనీయంగా పడిపోయిందని విమర్శించారు. రాష్ట్రంలో మద్యం ద్వారా వచ్చే ఆదాయం మినహా, మిగిలిన ఆదాయం అంతా తగ్గిపోయిందని పేర్కొన్నారు. జూన్, జులై నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.


తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో టీడీపీ తర్వాత బీఆర్ఎస్ విజయవంతంగా పాతికేళ్లు పూర్తి చేసుకుంటోందని కేటీఆర్ అన్నారు. హన్మకొండలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు అనుమతి ఇవ్వాలని డీజీపీని కోరినట్లు ఆయన తెలిపారు. అలాగే, 3 వేల ఆర్టీసీ బస్సులను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరామని ఆయన అన్నారు.

బీఆర్ఎస్ చరిత్రలో రజతోత్సవ సభ అతిపెద్దదిగా నిలుస్తుందని అన్నారు. డిజిటల్ విధానంలో సభ్యత్వ నమోదు చేపడతామని కేటీఆర్ చెప్పారు. అక్టోబర్ నెలలో పార్టీ అధ్యక్ష ఎన్నిక ఉంటుందని ఆయన తెలిపారు. ప్రతి నెల వివిధ జిల్లాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 09, ఏప్రిల్ 2025

# 'అమరావతి'లో సీఎం ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన

- నేడు సీఎం కుటుంబ సభ్యుల భూమి పూజ
- వెలగపూడి సచివాలయం వెనక ఈ9 రహదారి పక్కనే నిర్మాణం
- అమరావతికి ఒక భరోసా, నమ్మకంగా ఉండాలని సీఎం నిర్ణయం



**అమరావతి, మహానాడు:** ప్రజారాజధాని అమరావతి రూపకర్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు... రాజధాని ప్రాంతంలో సొంతింటి నిర్మాణానికి పూనుకున్నారు. విభజన తరువాత అందరి ఆమోదంతో అమరావతిని రాజధానిగా నిర్ణయించిన చంద్రబాబు... ఇదే ప్రాంతంలో నివాసం ఉండి పాలన సాగించారు. రాజధాని నిర్మాణం ప్రథమ ప్రాధాన్యంగా భావించిన చంద్రబాబు... 2019 వరకు భూసేకరణ, డిజైన్లు, నిర్మాణాలపైనే దృష్టిపెట్టారు. ఈ పనుల్లోపడిన చంద్రబాబు నాడు సొంతి ఇంటి గురించి ఎక్కువగా దృష్టిపెట్టలేదు. 2024లో మళ్లీ అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తొలి రోజు నుంచే అమరావతిపై దృష్టి సారించారు. రాష్ట్రానికి రాజధాని లేని పరిస్థితి నుంచి దేశంలోనే గొప్ప రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దే పని మొదలుపెట్టారు. దీనిలో భాగంగా అమారవతిలో నిలిచిపోయిన పనులను మళ్లీ పట్టాలు ఎక్కించారు. టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి.... నిర్మాణాలు ప్రారంభించారు. దేశ, విదేశీ సంస్థలను అమరావతికి రప్పించి.... ఆంధ్రులు గర్వపడేలా రాజధానిని తీర్చిదిద్దుతున్నారు.

## అమరావతికి సరికొత్త శోభ

అమరావతి పనులు గాడిన పడడం, మళ్లీ బ్రాండ్ పునరుద్ధరణతో చంద్రబాబు సొంతి ఇంటి వ్యవహారంపైనా దృష్టిపెట్టారు. దీని కోసం వెలగపూడి సచివాలయం సచివాలయం వెనక ఈ9 రహదారి పక్కనే భూమి కొనుగోలు చేశారు. నేడు ఆ స్థలంలో ఇంటి నిర్మాణానికి బుధవారం ఉదయం సీఎం తన కుటుంబ సభ్యులతో కలిసి భూమి పూజ చేయనున్నారు. స్వయంగా సీఎం కూడా ఇదే ప్రాంతంలో సొంతి ఇంటి నిర్మాణం చేపడడంతో ఈ ప్రాంతం ప్రజలతో పాటు అందరిలో ఒక నమ్మకం, భవిష్యత్‌పై భరోసా కలగనుంది.

రాజధాని ఎంపిక నాటినుంచి తరువాత జరిగిన ప్రతి పరిణామంలో ప్రజల భాగస్వామ్యానికి చంద్రబాబు ఎంతో ప్రాధాన్యతను ఇచ్చారు. అమరావతిపై అనేక కుట్రలు జరిగిన సమయంలో రాజధాని రైతులకు, ప్రజలకు చంద్రబాబు మద్దతుగా నిలిచారు. ఇప్పుడు స్వయంగా ఇదే ప్రాంతంలో సొంతిల్లు నిర్మించుకోవడంతో రాజధాని ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అమరావతికి కేంద్ర నిధులు, రాజధాని ప్రాంతంలో ప్రముఖ సంస్థల ఏర్పాటు, టెండర్లు పూర్తి చేసుకుని జోరందుకున్న నిర్మాణ పనులతో ఈ ప్రాంతం అంతటా ఇప్పుడు ఒక సానుకూల వాతావరణం నెలకొంది. నేడు చంద్రబాబు నివాస పనులతో అమరావతి కొత్త శోభను సంతరించుకుంటోంది.





# సుంకరమెట్టలో ఉడెన్ బ్రిడ్జ్ ప్రారంభించిన పవన్

- కెనోపీ వాక్ ప్రారంభించి కాఫీ తోట మధ్య నడచిన ఉప ముఖ్యమంత్రి
- ఎకో టూరిజం ప్రాజెక్టులో భాగంగా రూ.19 లక్షల వ్యయంతో చెక్క వంతెన నిర్మాణం
- కాఫీ, మిరియాల తోటల పెంపకంపై ఆరా!
- ట్రీడెక్స్, బర్డ్ నెస్ట్, వృక్ష జాతుల ఎగ్జిబిషన్ సందర్శన

**సుంకరమెట్ట, మహానాడు:** ఎకో టూరిజం అభివృద్ధిలో అరకు మండలం, సుంకరమెట్ట కాఫీ ఎస్టేట్స్ లో ఏర్పాటు చేసిన చక్క వంతెనను ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణశాఖ మంత్రి పవన్ కల్యాణ్ ప్రారంభించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో భాగంగా రెండో రోజు రూ.19 లక్షల అంచనా వ్యయంతో కాఫీ తోటల మధ్య నిర్మించిన చెక్క వంతెనను పర్యాటకులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. చెక్క వంతెన ప్రారంభానికి ముందు ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావు తో కలిసి కాఫీ తోటల్లో పవన్ మొక్కలు నాటారు. అనంతరం కాఫీ తోటల మధ్య ఆ వంతెనపై కెనోపీ వాక్ ప్రారంభించారు. ఉడెన్ బ్రిడ్జ్‌పై నడుస్తూ ఆద్యంతం కాఫీ తోటల వివరాలను అటవీశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిల్వర్ ఓక్ చెట్ల మధ్య వేసిన కాఫీ మొక్కలు, ఎత్తయిన మొక్కలపైకి పాకిన మిరియాల పంటల సాగుపై ఆరా తీశారు. వంతెనపై ఏర్పాటు చేసిన ట్రీడెక్స్, పక్షి గూడు ఆకారంలో ఏర్పాటు చేసిన బర్డ్ నెస్ట్‌లను ఆసక్తిగా తిలకిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు.

ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన ఫోటో గ్యాలరీని తిలకించారు. ఎకో టూరిజం అభివృద్ధికి అటవీశాఖ అధికారులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. కాఫీ తోటల అభివృద్ధి, ఎకో టూరిజం అభివృద్ధికి సంబంధించి అధికారులకు సూచనలు చేశారు. ఇలాంటి ప్రాజెక్టులు మరిన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సందర్భంగా అరకు డిలైట్ కాఫీ బ్రాండ్ ప్రోమోషన్ తో పాటు సుంకరమెట్ట ఎకో టూరిజం పోస్టర్లు, బ్రోచర్లను పవన్ కల్యాణ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సంస్థ వీసీ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ కజూరియా, విశాఖ రీజన్ ఫారెస్ట్ చీఫ్ కర్జర్వేటర్ డాక్టర్ జ్యోతి తుల్లిమెల్లి, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, గ్రామ సర్పంచ్ గెమ్మిలి చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల పరిష్కారంలో వేగం పెంచండి

- గ్రీవెన్స్‌లపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



**అమరావతి, మహానాడు:** ప్రజల ఫిర్యాదులు, వినతుల పరిష్కారంలో మరింత వేగంగా స్పందించాలని, ఎప్పటికప్పుడు దరఖాస్తుదారుకు గ్రీవెన్స్ స్థితిని తెలిపేలా సమాచారం అందించాలని... ఇందుకు ఏఐ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పరిష్కరించ గలిగే వినతులను నిర్ణీత కాలవ్యవధిలోగా పరిష్కరించాలని చెప్పారు. అలాగే పరిష్కరించలేని వినతుల విషయంలో ఫిర్యాదుదారుకు... ఎందుకు పరిష్కరించలేక పోతున్నామనే విషయాన్ని సవివరంగా తెలియజేయాలని సూచించారు.

గ్రీవెన్స్‌ల పరిష్కారంపై మంగళవారం సచివాలయంలో ప్రత్యేకంగా సమీక్షించిన ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆధార్ నెంబర్, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ తప్పనిసరిగా తీసుకోవడం ద్వారానే గ్రీవెన్స్ నమోదు చేయాలని, దీని ద్వారా నకిలీ ఫిర్యాదులు అరికట్టవచ్చని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే, ప్రభుత్వ యంత్రాంగాన్ని పక్కదారి పట్టించేలా, వ్యవస్థను దుర్వినియోగం చేసేలా ఒకే విషయంపై అదే పనిగా ఎవరైనా ఫిర్యాదు చేస్తూ ఉంటే... అటువంటి వారి వివరాలు సేకరించి, ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు.

వినతులు పరిష్కరించిన తర్వాత ఎవరైతే గ్రీవెన్స్ దరఖాస్తు చేశారో వారి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని చెప్పారు. తనకు నేరుగా వచ్చే గ్రీవెన్స్‌లను ఆయా జిల్లాల కలెక్టర్లు స్వయంగా ఫిర్యాదుదారుతో సంప్రదించి ఫాలోఅప్ చేయడం ద్వారా సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ముఖ్యమంత్రి సూచించారు.

## 3 శాఖల్లోనే 90 శాతం ఫిర్యాదులు

రెవెన్యూ, పోలీస్, మున్సిపల్... కేవలం ఈ మూడు శాఖల నుంచే అత్యధికంగా ఫిర్యాదులు, వినతులు వస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గత ప్రభుత్వం రీ సర్వేలో నిబంధనలు ఉల్లంఘించడంతో భూసంబంధిత ఫిర్యాదులు పెరిగాయి. ఫిర్యాదుల్లో ముఖ్యంగా రెవెన్యూ రికార్డుల్లో భూ యజమాని పేరు మారిపోవడం, పట్టాదార్ పాస్ పుస్తకాల్లో పేర్లు సవరణ, రీసర్వేలో విస్తీర్ణంలో తేడాలు వంటివి ఎక్కువుగా ఉన్నాయి.

అలాగే, పోలీస్ శాఖకు సంబంధించి ఆస్తి తగాదాలు, సైబర్ క్రైమ్, వైవాహిక సమస్యలు, భూసంబంధిత తగాదాలు, ఆర్థిక నేరాలతో ముడిపడిన ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయి. మున్సిపల్ శాఖలో కూడా ఫిర్యాదులు ఎక్కువగానే ఉన్నాయి. ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణ, నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టడం, అనధికార నిర్మాణాలు, ఆస్తి పన్నులు వంటి వాటిపై ఫిర్యాదులు వస్తున్నాయి.

# అబ్బే.. ఏదో మాట్లాడేశా.. పాస్టర్ మృతిపై ఆధారాల్లేవ్

- ఏదో ఆవేశంలో మాట్లాడేశా
- పోలీసు విచారణలో నాలుక మడతేసిన వైసీపీ నేత జాన్ బెన్నిలింగం



**రాజానగరం:** 'పాస్టర్ ప్రవీణ్ పగడాలది కచ్చితంగా హత్యే.. అందులో ఎటువంటి అనుమానం లేదు.. ఒక్క క్షణం బైబిల్ పక్కన పెడితే ఊచ కోత కోస్తాం.. మమ్మల్ని కెలకొద్దు.. మేం మంచి వాళ్లం కాదు మూరులం. మాతో పెట్టుకోవద్దు.. ఖబడ్దార్' అంటూ రాజమహేంద్రవరం ఆసుపత్రి వద్ద జనాన్ని రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేసి రెచ్చి పోయిన వైకాపా మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వైకాపా అధినేత జగన్ కుటుంబానికి సన్నిహితుడు బెన్నిలింగం ఇప్పుడు మాట మార్చారు. ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడిన ఆయనపై కేసు నమోదు చేసి, రాజానగరం పోలీసులు విచారణకు పిలవడంతో సోమవారం ఉదయం 11 గంటలకు వచ్చారు.

నార్త్ జోన్ డీఎస్పీ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం ఆయనను విచారించింది. ఆ రోజు జనాల్ని చూసి ఆవేశంలో మాట్లాడానని.. మతవిద్వేషాలు రెచ్చగొట్టే ఉద్దేశం లేదని పాస్టర్ ను హత్య చేశారనడానికి తన వద్ద ఆధారాలేవీ లేవని చెప్పినట్లు తెలిసింది.

తన వీడియోను ఎడిట్ చేసి, మార్ఫింగ్ చేశారని కూడా ఆరోపించినట్లు సమాచారం. సాయంత్రం వరకు విచారించిన పోలీసులు ఆయన నుంచి స్టేట్మెంట్ తీసుకుని విడిచిపెట్టారు.

ప్రవీణ్ మృతిపై ఆరోపణలకు సంబంధించి ఆధారాలు ఇవ్వాలని కోరామని సీఐ ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు. అవసరమైతే మరోసారి హాజరు కావాల్సి ఉంటుందని చెప్పామన్నారు.

# ఆ ఎమ్మెల్యే సీతమ్మ మెడలో తాళి కట్టడం అపచారం!

- టీడీపీ బ్రాహ్మణ సాధికారసమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్



**మంగళగిరి, మహానాడు:** ఆలూరు వైసీపీ ఎమ్మెల్యే విరూపాక్షుడు సీతమ్మ అమ్మవారి మెడలో తాళి కట్టడం అపచారం. దేవత మెడలో తాళిబొట్టు కట్టడం ఎంత ఘోరమైన అపచారం. హిందు మతాన్ని అగౌరవపరిచేలా వ్యవహరించారు. రాజు ఏ విధంగా ఉంటే బంట్లు కూడా ఆ విధంగా ఉన్నట్టు జగన్ ఏ విధంగా ఉన్నాడో అతని ఎమ్మెల్యేలు కూడా ఆ విధంగా ఉన్నారు. జగన్ తన ఇంట్లో ఉగాది ఉత్సవాల కోసం వెంకటాయపాలెంలో నాలుగైదు కిలోమీటర్ల దూరంలో గుడి ఉండగా, ఆ గుడికి వెళ్లకుండా ఇంట్లోనే దేవాలయ సెట్టింగ్ వేసి తాం గుడికెళ్లం గుడే మా వద్దకు రావాలని చెప్పిన వ్యక్తి జగన్ అని టీడీపీ బ్రాహ్మణ సాధికారసమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ విమర్శించారు. ఈ మేరకు ఆయన మంగళవారం విలేఖర్లతో మాట్లాడారు.

విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో జగన్ యాగం చేయిం చారు. ఆ యాగంలో జగన్ చెప్పులేసుకొని వెళ్లారు. యాగశాల లోకి వెళ్లాలంటే చొక్కానే వేసుకోరు, అలాంటి యాగశాల వద్దకు చెప్పులేసుకుని వెళ్లిన వ్యక్తి జగన్. చంద్రబాబు చొక్కా వేసుకోకుండా నిష్టగా, పద్ధతిగా యాగం చేస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించేటప్పుడు టీటీడీ ఆచారం ప్రకారం సతీసమేతంగా వెళ్ళాలి. టీటీడీ ఛైర్మన్‌గా అపాయింట్ చేసేవారికి భార్య ఉండాలనే నిబంధన కూడా ఉంది. ముఖ్యమంత్రి సతీసమేతంగా వెళ్లి పట్టువస్త్రాలు ఇవ్వాల్సివుంది. మాజీ ముఖ్యమంత్రి జగన్ టీటీడీలో పట్టువస్త్రాలు సమర్పించేటప్పుడు సతీసమేతంగా ఏనాడు వెళ్లలేదు. జగన్ హయాంలో 300 దేవాలయాలపై దాడులు జరిగాయి.

రామతీర్థంలో శ్రీరాముడిపై అపచారం జరిగింది. తప్పును సమర్థించుకోవడానికి పిచ్చోడు తగులబెట్టారన్నారు. అంతర్వేదిలో రథం తగులబెట్టారు. అమ్మవారి గుడిలో వెండి సింహాలు దొంగతనం జరిగింది. శ్రీశైలం దేవాలయంలో ఘోర అపచారం జరిగింది. టీటీడీలో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో దోచుకోవడానికి ప్రయత్నించారు. చంద్ర బాబు తిరుమల వెళ్లినప్పుడు ముంతాజ్ హోటల్‌ను అక్కడ నుండి తొలగించాల్సిందిగా భక్తులు కోరగా వెంటనే తొలగింపజేశారు.

సీఎం చంద్రబాబు, ఎండోమెంట్ మినిష్టర్ ఆనం రామనారాయణ దృష్టికి ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షుడు చేసిన తప్పును తీసుకెళ్లాం. ఎంక్వైరి చేయిస్తామన్నారు.

ఏదేమైనా వైసీపీ ఎమ్మెల్యే విరూపాక్షుడు అలా చేయకూడదు. క్రిమినల్ కేసు నమోదు చేస్తామన్నారు. ఆగమశాస్త్రం ప్రకారం ప్రతి గుడిలో ఆగమశాస్త్ర కమిటీలుండాలని కూడా ఎండోమెంట్ మినిష్టర్ ని కోరాం. ఆయన అందుకు సానుకూలంగా స్పందించారన్నారు.



# ఈ నెలలో సిమెంట్ ధరలు పెరుగుతాయ్

- నువామా రిపోర్ట్

ఇల్లు కట్టుకునే/కట్టే వారికి ఇదో బ్యాడ్ న్యూస్. ఏప్రిల్ నెలలోనే సిమెంట్ సెక్టార్లో అధిక డిమాండ్ ఉంటుందని, అందువల్ల దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో సిమెంట్ ధరలు పెరుగుతాయని నువామా రిపోర్ట్ వెల్లడించింది. ఇందుకు కారణం ప్రభుత్వ వ్యయం ఎక్కువవుతుండటమేనని తెలిపింది. గత ఏడాది డిసెంబర్ నుంచి వరుసగా 3 నెలలు పెరుగుతూ వచ్చిన సిమెంట్ ధరలు, మార్చిలో తగ్గాయి. ఈనెల సౌత్ రీజియన్ లో బస్తాకు ?30 చొప్పున పెరిగే ఛాన్స్ ఉందని తెలిపింది.

# రేవంత్ రెడ్డి, కేటీఆర్ జాన్ జబ్బలు

- కేటీఆర్ జైలుకు వెళ్లకుండా కాపాడుతున్నదే రేవంత్ రెడ్డి
- చెన్నై డీలిమిటేషన్ మీటింగ్ కు ఇద్దరూ కలిసే వెళ్లారు
- హైదరాబాద్‌లో త్వరలో జరగబోయే మీటింగ్‌ను ఇద్దరూ కలిసే ప్లాన్
- ఆ ఇద్దరూ కలిసే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంపీలతో ఓటేయించారు
- తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పినా కేటీఆర్ బుద్ధి మారలేదు
- హెచ్‌సీయూ భూములపై దమ్ముంటే సీబీఐ విచారణకు సిద్ధమా?
- రేవంత్ రెడ్డిని కాపాడేందుకు కేంద్రంలో ఉన్నది కేసీఆర్, రేవంత్ సర్కార్ కాదు
- సీబీఐ విచారణకు సిద్ధమైతే హెచ్ సీయూ భూ కుట్రదారుల భాగోతాన్ని బట్టబయలు చేస్తాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య అపవిత్ర పొత్తులు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జాన్ జబ్బలు (ప్రాణ మిత్రులు) గా మారారు. అందులో భాగంగానే బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాల కేసుల్లో కేసీఆర్ కుటుంబం అరెస్ట్ కాకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వమే ఆ కేసులను నీరుగారుస్తోంది.

కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి, విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలు, ధరణి భూముల కుంభకోణం, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈరేస్, ఫాంహౌజ్ డ్రగ్స్ కేసు వంటి వాటిలో కేసీఆర్ కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డే మొదట్లో మాట్లాడారు. కానీ కేటీఆర్ తో కుమ్మక్కైన తరువాత ఆ కేసులను నీరుగార్చేందుకు ప్రయత్నిస్తుండటం సిగ్గు చేటు. అందుకు ప్రతిఫలంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో కలిసి భూముల దోపిడీకి, అవినీతికి కేటీఆర్ సహకరిస్తున్నారు.

6 గ్యారంటీలతోపాటు కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో, బయట నిలదీయకుండా ఉత్తుత్తి డ్రామాలాడుతున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ (హెచ్ సీయూ) భూములను తెగనమ్మడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తుంటే... పైకి గొడవ చేసినట్లు నటిస్తున్నా లోలోపల ఆయనకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నారు.

వాస్తవానికి రేవంత్ రెడ్డి, కేటీఆర్ రహస్య మైత్రి ఎన్నడో బట్టబయలైంది. ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డీలిమిటేషన్ మీటింగ్ కు ఇద్దరూ కలిసే వెళ్లారు. త్వరలో హైదరాబాద్ లో జరగబోయే బహిరంగ సభ నిర్వహణ, ఆ సభకు ఎవరెవరిని పిలవాలో ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నారు.

పార్లమెంట్‌లో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై జరిగిన ఓటింగ్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంపీలు కేంద్రానికి వ్యతిరేకంగా ఓటేసేలా నిర్ణయం తీసుకుంది కూడా వారిద్దరే. హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ చేయకుండా మజ్లిస్ ను గెలిపించేందుకు సహకరిస్తున్నది రేవంత్ రెడ్డి, కేటీఆర్ లే. అంతకుముందు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రేవంత్ రెడ్డిని కాపాడేందుకు బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉంచింది కేటీఆరే.

విజ్ఞులైన తెలంగాణ ప్రజలు కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు, అంతకుముందు జరిగిన ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను చిత్తుగా ఓడించినా వారిలో మార్పు రాకపోగా బీజేపీని దెబ్బతీయడమే లక్ష్యంగా పనిచేస్తుండటం సిగ్గు చేటు. హెచ్ సీయూ భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ బీజేపీ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుంటే రేవంత్ రెడ్డి, కేటీఆర్ కలిసే బీజేపీపై బురదచల్లేందుకు కుట్రలు చేస్తున్నారు.

హెచ్ సీయూ భూముల వ్యవహారంపై రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే సీబీఐ విచారణ కోరుతూ లేఖ రాయాలి. ఎందుకంటే కేంద్రంలో కొనసాగుతున్నది కేసీఆర్, రేవంత్ రెడ్డి పాలన కాదు. నీతి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమైన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి పాలనకొనసాగుతోంది. అవినీతిపరులు, భూదోపిడీదారులపై ఉక్కుపాదం మోపే మోదీ పాలన కొనసాగుతోంది. సీబీఐ విచారణకు సిద్ధపడితే హెచ్ సీయూ భూములను దోచుకునేందుకు ఎవరు కుట్రలు చేస్తున్నారో, వారికి ఎవరు సహకరిస్తున్నారనే విషయాలన్నీ బయటకు వస్తాయి. మరి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ దమ్ముందా? అట్లాగే హెచ్ సీయూ భూముల వ్యవహారంపై సీబీఐ విచారణకు డిమాండ్ చేసే దమ్ము బీఆర్ఎస్ కు ఉందా? తేల్చుకోవాలి.

# నీ ఆంధ్రా అల్లుడి భాగోతం మొత్తం నిరూపిస్తా



- నీ అల్లుడు పోలీసు రిక్రూట్మెంట్లు ఎలా చేస్తున్నాడు ?
- 24 ఎకరాల భూమిని ఒక నెల రోజుల కింద నీ బినామీ పేరు మీద కొనలేదా ?
- కడియం శ్రీహరికి జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కౌంటర్

**జనగామ:** మా పార్టీ కండువా మీద, కేసీఆర్ పేరు మీద గెలిచి, పదవులు పైసల కోసం వేరే పార్టీకి పోయిన నువ్వు మా నీతి, నిజాయితీల గురించి మాట్లాడుతావా ? చీము, నెత్తురు ఉంటే నిరూపించమని అడిగినవ్ కదా, నీ అండ దండలతో అక్రమాలకు పాల్పడుతున్న నీ ఆంధ్రా అల్లుడి భాగోతం మొత్తం నిరూపిస్తాము.

దేవునూరులో అటవీ భూముల పక్కన 24 ఎకరాల భూమిని ఒక నెల రోజుల కింద నీ బినామీ పేరు మీద కొనలేదా ? ఆ భూమికి రోడ్డు వేసుకోవడానికి, పక్కన భూమి వాళ్లను బెదిరించావా లేదా ?

నీ అధికార అహంకారం, నీ బిడ్డ ఎంపీ పదవిని అడ్డం పెట్టుకోని, నీ ఆంధ్రా అల్లుడు పోలీసు రిక్రూట్మెంట్లు ఎలా చేస్తున్నాడు, రెవెన్యూ అధికారులను గుప్పెట్లో పెట్టుకోని నీ కుటుంబం చేస్తున్న దౌర్జన్యాలను మొత్తం ప్రజల ముందు పెడతాం

# దొనకొండను అభివృద్ధి ప్రాంతంగా మారుస్తా..

- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దొనకొండ, మహానాడు:** మండల కేంద్రమైన దొనకొండలో మంగళవారం ఆర్ బి కే కేంద్రంలో ఏర్పాటుచేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో టీడీపీ దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఎమ్మార్వో రమాదేవి, ఎంపీడీవో శ్రీదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడారు. దొనకొండ విమానా శ్రయ పారిశ్రామిక ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు నా తొలి ప్రయత్నంగా కృషి చేస్తున్నానన్నారు. ఇప్పటికే కేంద్ర విమానా శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో మాట్లాడినట్టు తెలిపారు. నిరుద్యోగ సమస్య లేకుండా పారిశ్రామిక అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మోడీ వెంకటేశ్వర్లు, జెడ్పీటీలు, మాజీ జెడ్పీటీసీలు రమణ యాదవ్, నూనె విజయ కుమారి, మండల వైస్ ఛైర్మన్ వడ్లమూడి వెంకటేశ్వర్లు, కందుల నారపురెడ్డి, చంచయ్య, మండల ఐ.టిడిపి కన్వీనర్ వైకే చౌదరి, తదితరులు పాల్గొన్నారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

4

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 09, ఏప్రిల్ 2025 ||

## అకాల వర్షంతో తడిసిపోయిన మొక్కజొన్న



నరసరావుపేట, మహానాడు: అకాల వర్షంతో కల్లాల్లో మొక్కజొన్నలు తడిసిపోయాయి. దొండపాడులో తడిసిన మొక్క జొన్నను అధికారులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే అరవింద్ బాబు పరిశీలించారు. పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షం తో రైతు నష్టపోవటం బాధాకరమని, కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం, రైతులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. గిట్టుబాటు ధర ఉన్నప్పటికీ అకాల వర్షం రైతులకు తీరని నష్టం చేసింది.. సీఎం దృష్టికి కూడా తీసుకెళ్లి కెళ్ళి, అధికారులతో చర్చించి మార్క్ ఫెడ్ ద్వారా తడిసిన మొక్క జొన్నను కొనుగోలు చేసి, రైతులను ఆదుకుంటామని ఎమ్మెల్యే రైతులకు భరోసా ఇచ్చారు.







## వైసీపీ నేతలకు భూమి అమ్మితే డబ్బులు ఇవ్వకుండా హత్యాయత్నం!

- భూ ఆక్రమణలు, భూ సమస్యలపై వెల్లువెత్తిన వినతులు
- అర్జీలు స్వీకరించిన మంత్రి ఆనం, భవన నిర్మాణ కార్మికుల సలహా కమిటీ ఛైర్మన్ గొట్టిముక్కల

మంగళగిరి, మహానాడు: తన భూమిని వైసీపీ పార్టీకి చెందిన సుధాకర్ రెడ్డి, ఆదినారాయణరెడ్డికి అమ్మితే.. పూర్తిగా డబ్బులు ఇవ్వకుండా తన చేత బలవంతంగా సంతకాలు పెట్టించుకుని డబ్బులు అడిగితే స్తంభానికి కట్టేసి కొట్టారని.. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళితే.. కారుతో గుద్ది



చంపేందుకు యత్నించారని.. ఈ ఘటపై పోలీసులకు చెబితే.. దళితుడినైన తనకు ఎటువంటి న్యాయం జరగలేదని.. శ్రీ సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలం సిద్ధాపురం గ్రామానికి చెందిన చింపిరి కదిరిప్ప ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, భవన నిర్మాణ కార్మికుల సలహా కమిటీ ఛైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజులకు అర్జీ ఇచ్చాడు. తనకు న్యాయం జరిగేలా చూడాలని వేడుకున్నాడు. అర్జీలు స్వీకరించిన నేతలు సంబంధిత అధికార్లతో ఫోన్లలో మాట్లాడి వచ్చిన అర్జీదారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశారు.

- నంద్యాల జిల్లా, కోయిల కుంట మండలం కంపమల గ్రామానికి చెందిన వై. మోహన్ కృష్ణ గ్రీవన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమకు ఆళ్లగడ్డ పట్టణంలో మూడు సెంట్ల స్థలం ఉందని.. దాన్ని పంచాయతీ సెక్రటరీ ఆక్రమించి తన తమ్ముడి పేరుమీద అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని దయ చేసి అక్రమ ఆ రిజిస్ట్రేషన్ ను రద్దు చేసి తమకు న్యాయం చేయాలని మోహన్ కృష్ణ వేడుకున్నాడు.
- ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన అంజని కుమారి విజ్ఞప్తి చేస్తూ.. గతప్రభుత్వం తమకు ఇంటి పట్టాలు ఇచ్చి ఇంటి స్థలం చూపించకపోవడంతో తాము అద్దెలు కట్టుకోలేక సొంత ఇంటికల నెరవేరక ఇబ్బంది పడుతున్నామని.. దయ చేసి తమకు ఇంటిస్థలం



ఇప్పించి ఆదుకోవాలని ఆమె వేడుకుంది

- గుంటూరు రూరల్ పెదపలకలూరు గ్రామానికి చెందిన పాములపాటి సుజాత విజ్ఞప్తి చేస్తూ.. తాము 1989లో మేడికొండూరు మండలం పేరేచర్ల గ్రామంలో ఇంటి స్థలం కొనుగోలు చేశామని.. దానికి 2018 వరకు హద్దులు ఉన్నాయని.. 2019 లో కబ్జాదారులు తమ స్థలాన్ని ఆక్రమించి స్థలంలోని మట్టిని తవ్వేశారని.. దీనిపై గత ప్రభుత్వంలో అధికారులకు ఎన్ని సార్లు అర్జీలు ఇచ్చినా ఫలితం లేదని.. దయ చేసి తమకు న్యాయం చేయాలని ఆమె వెడుకుంది.
- అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలానికి చెందిన బండమీద కమ్మపల్లి గ్రామానికి చెందిన అపూర్వ కుమార్ రెడ్డి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. కోర్టు ఉత్తర్వులు తమకు అనుకూలంగా ఉన్నా.. వైసీపీ నేతలు తమ భూమిని కబ్జా చేసి కంచె వేసుకునారని దయ చేసి అధికారులు కోర్టు ఉత్తర్వులు అమలు చేసేలా చూడాలని నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు.
- పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణానికి చెందిన వీరంకి వెంకటేశ్వరరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్త చేస్తూ.. తాను కొనుగోలు చేసి రిజిస్టర్ చేయించుకున్న ఇంటిని తనకు స్వాధీనం చేయకుండా సమ్మెట రత్తయ్య తన మనుషులతో బెదిరిస్తున్నాడని.. అతనిపై చర్యలు తీసుకొని తనకు ఇంటిని అప్పగించేలా చూడాలని వేడుకున్నాడు.





- నెల్లూరు జిల్లా సీతారామాపురం మండలం గుండుపల్లికి చెందిన కె.లక్ష్మమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. వర్క్ ఆర్డర్ ద్వారా గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన కాంపౌండ్ వాల్ నిర్మాణం, అదనపు గదుల నిర్మాణం చేపట్టామని.. అయితే అది నేషనల్ హైవేలో పోతుందని.. ఆ పాఠశాలకు రావాల్సిన బిల్లులు తమకు ఇంకా రాలేదని.. కావు నష్టపరిహారాన్ని ఇప్పించి తమను ఆదుకోవాలని వేడుకుంది.
- గూంటరు జిల్లా పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామానికి చెందిన కె. చైతన్య గ్రీవెన్స్ లోఅర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తాను కొనుగోలు చేసి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్టర్ చేయించుకున్న భూమిని కబ్జా దారులు ఆక్రమించుకున్నారని.. దీనిపై విచారించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.



### హంద్రీనీవా పాపానికి, జాప్యానికి

## జగనే కారణం!

- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

పత్తికొండ, మహానాడు: గత టీడీపీ హయాంలో ఇరిగేషన్ కు 71 వేల కోట్లు కేటాయిస్తే, వైసీపీ మాత్రం 22 వేల కోట్లు మాత్రమే కేటాయించింది. టీడీపీ.. బడ్జెట్ లో 9.63 శాతం నిధులు సాగునీటి రంగానికి ఖర్చు చేస్తే, వైసీపీ పాలనలో 2.3 శాతం మాత్రమే ఖర్చు అయిందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. ఈ మేరకు ఆయన పత్తికొండలో విలేఖర్లతో మాట్లాడారు. రాయలసీమ జిల్లాలకు జీవనాడి అయిన హంద్రీ నీవా ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఈ ఏడాది బడ్జెట్లో అత్య



ధికంగా హంద్రీనీవాకు రూ.3243 కోట్ల, చంద్రబాబు కేటాయించారని తెలిపారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే.. హంద్రీనీవా పాపానికి, జాప్యానికి రాయలసీమ బిడ్డననే చెప్పుకునే జగనే కారణం. 2014 -19 టీడీపీ పాలనలో హంద్రీ నీవాకు 4000 కోట్లు ఖర్చు పెడితే వైసీపీ పాలనలో కేవలం రూ.500 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు.

నాడు టీడీపీ హయాంలో హంద్రీనీవా ఫేజ్-1 లో 84 శాతం పనులు జరిగితే, ఫేజ్-2లో 75 శాతం పనులు జరిగాయి. రాయలసీమ ప్రాజెక్టులకు గత టీడీపీ ప్రభుత్వంలో 5ఏళ్ళలో 12,411 కోట్లు ఖర్చు చేస్తే, వైసిపి రూ.2011 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. వైసీపీ ప్రభుత్వం 2020 జూన్ నాటికి హంద్రీనీవా పూర్తి చేస్తామని ప్రగల్బాలు పలికి, తట్ట మట్టి కూడా తీయలేదు. గత ప్రభుత్వం హంద్రీనీవ కరెంటు బిల్లులు కూడా చెల్లించకుండా బకాయిలు పెట్టింది. హంద్రీ నీవా లో చంద్రబాబు ఏర్పాటు చేసిన 3850 క్యూసెక్కులు సామర్థ్యం ఉన్న మోటార్లను కూడా గత వైసిపి ప్రభుత్వం వాడుకోలేకపోయింది. నాడు చంద్రబాబు గొల్లపల్లి రిజర్వాయర్ కు నీటిని తరలించబట్టే, అక్కడ కియా పరిశ్రమ వచ్చింది. గండికోట ప్రాజెక్టు కోసం భూసేకరణ చేసి, పులివెందులకు నీళ్ళిచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది.

2025 జూన్ కల్లా హంద్రీనీవ మొదటి దశ పనులు పూర్తి చేయాలని చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా, పనులు శరవేగంగా జరుగుతున్నాయి. చంద్రబాబు రాయలసీమ కు కృష్ణా, గోదావరి జలాలు తరలించి, రతనాల సీమగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు. 2021 నందు జగన్ ముఖ్యమంత్రిగా హంద్రీనీవా లైనింగ్ కు టెండర్లు పిలుస్తూ జీవో ఇచ్చినప్పుడు వైసిపి మేధావులు ఎందుకు ప్రశ్నించలేదు. 2019 నాటికే చంద్రబాబు ఏర్పాటు చేసిన 3850 క్యూసెక్కుల సామర్థ్య పంపులను కూడా ఉపయోగించి, నీరు తీసుకు రాలేని వైసిపి నేతలకు హంద్రీనీవా పై మాట్లాడే అర్హత ఎక్కడుంది.

జగన్ పాలనలో గాలేరు-నగరి కెనాల్ కు లైనింగ్ చేశారు. ఆనాడు దాన్ని వ్యతిరేకించని వైసీపీ అనుకూల మేధావులు, నేడెందుకు హంద్రీనీవా పై మాట్లాడుతున్నారు. జగన్ పాలనలో గండికోట నుంచి పైపుల ద్వారా చిత్తూరు జిల్లాకు గాలేరు-నగరి నీరు తరలించాలని పని చేశారు. దీని వల్ల భూగర్భ జలాల సమస్య వస్తుందని వైసీపీ నాయకులకు అప్పుడు తెలియదా? ఇప్పుడెందుకు ప్రశ్నిస్తున్నారు?

హంద్రీనీవా ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతుంటే పులివెందుల ఫ్యాక్షనిస్టు ప్రాంతాలు, జిల్లాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నాడు.

రాష్ట్రచరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయనంత ద్రోహం, అన్యాయం జగన్ రాయలసీమకు చేశాడు. రాయలసీమ కరువు తీర్చడానికి ఎన్టీఆర్, తెలుగు గంగ, గాలేరు-నగరి, హంద్రీనీవా ప్రాజెక్టులు తీసుకొచ్చారు. ఎన్టీఆర్ కలగన్నట్లు రాయలసీమను రతనాల సీమగా మార్చే లక్ష్యంతో చంద్రబాబు పని చేస్తున్నారు.

గత 5ఏళ్ళలో ఇరిగేషన్ లో వైసిపి ప్రభుత్వం చేసిన పాపాలు, తప్పులు సరిచేస్తున్నాం.

గత ప్రభుత్వం చేసిన తప్పులు సరిదిద్ది, హంద్రీనీవాను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొస్తాం. మొదటి దశలో హంద్రీనీవా పంపింగ్ సామర్థ్యం పెంచడంతో పాటు, పంపులను సైతం పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు వీలుగా, మెయిన్ కెనాల్ విస్తరణ, లైనింగ్ పూర్తి చేసి, ప్రాజెక్టు కింద ఉన్న చివరి ఎకరం వరకు నీరందించేలా పనులు శరవేగంగా చేస్తున్నాం.

## అత్యధికంగా టీడీపీ సభ్యత్వాలు చేయించిన హసీమ్ బేగ్‌కు సన్మానం

మచిలీపట్నం, మహానాడు: నియోజకవర్గంలో అత్యధికంగా 3,400 సభ్యత్వాలు చేయించిన రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు, 15వ డివిజన్ ఇన్‌ఛార్జి హసీమ్ బేగ్‌ని కృష్ణాజిల్లా ఇన్‌ఛార్జి మినిస్టర్ వాసంశెట్టి సుభాష్, మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు సత్కరించారు. ఈ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ హసీమ్ బేగ్ పార్టీ కేటాయించిన ప్రతి కార్యక్రమాన్ని డోర్ టు డోర్ సర్వే, ఇదేమీ కర్మ మన రాష్ట్రానికి, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ, ఇది మంచి ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు క్రమశిక్షణతో నూటికి నూరు శాతం చేశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, మచిలీపట్నం మాజీ చైర్మన్ మొట్టమొరీ బావప్రసాద్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇలియాస్ పాషా, తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పిప్పళ్ళ వెంకన్న, షీష్టికర్ణాల రాష్ట్ర కన్వీనర్ హక్కు మహంతి రాజా, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 2029లో పులివెందులలో టీడీపీదే విజయం

- మా ప్రభుత్వంలో కక్షసాధింపులకు తావేలేదు
- నియోజక వర్గ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి
- కుప్పంతో సమానంగా పులివెందులకు సీఎం చంద్రబాబు ప్రాధాన్యం
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పసుపు జెండా ఎగరాలి
- మహానాడును విజయవంతం చేద్దాం
- ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి
- తెలుగు తమ్ముళ్లకు ఇన్‌ఛార్జి మంత్రి సవిత పిలుపు

పులివెందుల, మహానాడు: 2029 సాధారణ ఎన్నికల్లో పులివెందులలో టీడీపీ విజయం సాధించడం తథ్యమని, రానున్న స్థానిక సంస్థల్లోనూ పసుపు జెండా రెపరెపలు ఖాయమని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ధీమా వ్యక్తంచేశారు. పులివెందులలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో టీడీపీ కార్యకర్తల నియోజక వర్గ స్థాయి సమీక్షా సమావేశం మంగళవారం జరిగింది. మంత్రి సవిత మాట్లాడుతూ, పులివెందుల టీడీపీ కార్యకర్తల పోరాటం తిరుగులేనిదన్నారు. 2019 ఎన్నికల్లో ఒక్కసారి ఛాన్స్ అంటూ బతిమాలిడిన జగన్ కు పులివెందులలో 93 వేల మెజార్టీ వస్తే... 2024 నాటికి 60 వేలకు తగ్గిపోయిందన్నారు. ఈ మెజార్టీ టీడీపీ ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారెందరికో వచ్చిందన్నారు. తమ ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడడం లేదని, అభివృద్ధికి మాత్రమే ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. పార్టీలకతీతంగా కాంట్రాక్టర్లందరూ బిల్లులు చెల్లించామన్నారు. 2019 తరవాత అధికారంలోకి వచ్చిన జగన్ ...టీడీపీ నాయకులు, సానుభూతి పరులు చేసిన పనులకు బిల్లులు చెల్లించలేదన్నారు.

### పులివెందుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రాభివృద్ధే



ధ్యేయంగా సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారని మంత్రి సవిత తెలిపారు. సీఎం చంద్రబాబు కుప్పం, పులివెందులను వేర్వేరుగా చూడడం లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాలను కుప్పం మాదిరిగానే అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా పులివెందుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత వెల్లడించారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటుదాం

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందులలో అన్ని స్థానాల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించి సత్తా చాటుదామని ఆ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మంత్రి పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారన్నారు. రాజధాని అమరావతి, పోలవరం పనులు ప్రారంభమయ్యాయన్నారు. ఉచిత ఇసుక, మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి, పేదోడి





ఆకలి తీర్చామన్నారు. ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి త్వరలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామన్నారు.

తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో చదువుకున్న విద్యార్థులు ఎంతమంది ఉంటే అంత మందికి రూ.15 వేల చొప్పున్న ఇవ్వబోతున్నామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుకు రూ.20 వేలు అందజేయబోతున్నామన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు, నాయకులకు మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు.

### మహానాడును విజయవంతం చేద్దాం

కోటీ రెండు లక్షలకు పైగా కార్యకర్తల బలం టీడీపీ సొంతమని మంత్రి సవిత తెలిపారు. ఆస్తులు, ప్రాణాలు కోల్పోయినా తెలుగు తమ్ముళ్లు తమ భుజాన ఉన్న పసుపు జెండాను దించకుండా టీడీపీని విజయతీరాలకు చేరుస్తున్నారన్నారు. అందుకే ఏ పార్టీలోనూ దక్కని గౌరవం టీడీపీలో కార్యకర్తలకు దక్కుతుందన్నారు. మంత్రి నారా లోకేశ్... కార్యకర్తలకు అండగా నిలుస్తూ, జీవిత బీమా సౌకర్యం కల్పించారన్నారు. వారి కష్ట సుఖాలకు వెన్నుదన్నుగా ఉంటున్నారన్నారు. పార్టీ, ప్రభుత్వ పదవుల కేటాయింపులో నిజమైన కార్యకర్తలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. రాబోయే మహానాడును కడపలో నిర్వహించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది టీడీపీ కార్యకర్తలు, నాయకులు కడపకు రానున్నారని, వారందరికీ సంతృప్తి గొలిపేలా సేవలందించాలని మంత్రి సవిత కోరారు. కడప జిల్లా తెలుగు తమ్ముళ్లంతా ఐక్యంగా మహానాడుకు విజయవంతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### సమస్యలను పరిష్కరించుకుంటాం

పార్టీలో చిన్న చిన్న సమస్యలున్నాయని, ప్రతి కుటుంబంలోనూ, ప్రతి పార్టీలోనూ ఇటువంటివి సహజమేనని మంత్రి సవిత తెలిపారు. ఆ సమస్యలను కూర్చొని పరిష్కరించుకుంటామన్నారు. కష్టపడే కార్యకర్తలకు పార్టీ అధిష్ఠానం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు.

టీడీపీ కార్యకర్తలకు, నాయకులకు అన్ని వేళల్లో అందుబాటులో ఉంటానని, ఫోన్ ద్వారా గాని, వ్యక్తిగతంగా గాని సంప్రదించొచ్చునని మంత్రి సవిత భరోసా ఇచ్చారు.

ఈ సమావేశంలో కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి, పులివెందుల ఇన్చార్జి బీటెక్ రవి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్థసారథి, శాసన మండలి సభ్యుడు రాంగోపాల్ రెడ్డి సహా పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రైతు ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం

- మాజీ మంత్రి ప్రత్తిపాటి

తుర్లపాడు, మహానాడు: రైతుల ప్రయోజనాల్లో కూటమి ప్రభుత్వం రాజీపడదని, గోదావరి జలాలతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలన్న చంద్రబాబు సంకల్పం కచ్చితంగా సాకారమవుతుందని మాజీ మంత్రి, శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. నియోజకవర్గంలోని ఎన్.ఎస్.పీ కెనాల్ మెయిన్ కెనాల్ పరిధిలోని ఎన్.ఆర్ మేజర్, పెదనందిపాడు, తుర్లపాడు మేజర్ కాలువల్లోని కంప, పూడిక తొలగింపు పనుల్ని మంగళవారం ప్రత్తిపాటి ప్రారంభించారు. స్వయంగా ఎక్సకవేటర్ నడిపి, రైతులతో మాట్లాడారు. కోటిరూపాయల వ్యయంతో, ప్రధాన మేజర్లలో 24చోట్ల పూడిక తొలగింపు పనులు ప్రారంభించామని, పనులన్నీ సకాలంలో పూర్తయ్యేలా అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలని ప్రత్తిపాటి సూచించారు. తొలగించిన కంపను కాలువగట్లపై అలానే వదిలేయకుండా వెంటనే దాన్ని తొలగించాలని అధికారులకు సూచించారు. నీటిసంఘాల అధ్యక్షులు, రైతులతో మాట్లాడుతూ, పనుల్ని నిత్యం పర్యవేక్షించాలని పుల్లారావు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, కుర్ర రత్తయ్య, వెంకట రత్తయ్య, రాఘవయ్య, మద్దూరి వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పోపూరి రామారావు, కందిమళ్ళ రఘురామారావు, సుబ్బారావు, తోకల రాజేష్, పోతురాజు, కల్లూరి శ్రీనివాసరావు, డి.ఈ శ్రీనివాసరావు అధికారులు తదితరులున్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 09, ఏప్రిల్ 2025



## పవన్‌కల్యాణ్ చిన్న కుమారుడు స్కూల్లో అగ్నిప్రమాదం!

- చిన్నారి మార్క్ శంకర్ చేతులు, కాళ్ళకు గాయాలు
- మన్యం పర్యటన ముగిసిన తరవాత పవన్ సింగపూర్ పయనం

**సింగపూర్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్‌లో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో చిక్కుకున్నాడు. ఆ చిన్నారి చదువుకుంటున్న స్కూల్లో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో చేతులు, కాళ్ళకు గాయాలయ్యాయి. అదే విధంగా ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లిపోవడంతో ఇబ్బందులకు లోనయ్యాడు.

మార్క్ శంకర్‌ను ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్ కి ఈ విషయం తెలిసింది. పర్యటన నిలుపుదల చేసి సింగపూర్ వెళ్లాలని అధికారులు, నాయకులు సూచించారు.

'అరకు సమీపంలోని కురిడి గ్రామం సందర్శిస్తానని ఆ గ్రామ గిరిజనులకు నిన్న మాట ఇచ్చానని కాబట్టి ఆ గ్రామం వెళ్ళి వారితో మాట్లాడి అక్కడి సమస్యలు తెలుసుకొంటాన'ని పవన్ స్పష్టం చేశారు. అదే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభానికి ఏర్పాట్లు చేసినందున వాటిని పూర్తి చేసి వెళ్తానని తెలిపారు.

మన్యంలో పర్యటన ముగించుకొని పవన్ కల్యాణ్ విశాఖ చేరుకుంటారు. అక్కడి నుంచి సింగపూర్ వెళ్ళేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## మద్యం విధానంలో అవినీతికి పాల్పడింది వైసీపీయే..

- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం, మహానాడు:** మద్యం విక్రయాలపై పేర్ని నాని చేసిన అవినీతి ఆరోపణలను ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఖండించారు. బియ్యం దొంగ పేర్ని నానివి కారుకూతలు, పిచ్చివాగుడు అంటూ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన మంగళవారం విలేఖర్లతో మాట్లాడారు. మద్యం దుకాణాల నుండి కూటమి ఎమ్మెల్యేలు మాముళ్లు వసూళ్లు చేస్తున్నారని చేసిన చెత్త ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం.. మద్యం విధానంలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడింది గత మీ ప్రభుత్వమేనని రవీంద్ర ఆరోపించారు. ఆయన ఇంకా, ఏమన్నారంటే.. పేర్ని నాని చేసిన ఆరోపణల్లో నిజం లేదు.

రాష్ట్రంలో పారదర్శకంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయి.. గత వైసీపీ ప్రభుత్వం సబ్ పేరుతో ఎక్సైజ్ శాఖను విచ్ఛన్నం చేసింది. ప్రభుత్వ షాపుల పేరుతో మీ అక్రమ మద్యాన్ని అమ్ముకుని జేబులు నింపుకున్నారు.. ఎక్సైజ్ ^లో మీరు చేసిన అవినీతి బయటపడుతుంటే చూసి తట్టుకోలేక ప్రజలను దారి మళ్లించారని ఆరోపణలు చేస్తున్నారు.. మద్యంలో మీరు చేసిన అవినీతిపై సీఐడీ ఎంక్వైరీ జరుగుతోంది. సిట్‌ని ఏర్పాటు చేశాం..

సిట్ వేసిన సాయంత్రం తాడేపల్లిలో ఫైల్స్ దగ్ధం చేశారు.. ఏ తప్పు చేయక పోతే ఫైల్స్ తగలబెట్టడం ఎందుకు..? ముందస్తు బెయిల్ ఎందుకు..? బెల్టు షాపులకు వేలం పాటలు నిర్వహించిందే కూడా మీరే.. మీ అనుయాయులతో వేలం పాటలు పెట్టి దోచుకున్నారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన ఎక్సైజ్ పాలసీని తీసుకొచ్చాం.

రాష్ట్రంలో 3400 షాపులకు టెండర్లు పిలిస్తే 90వేల దరఖాస్తులు వచ్చాయి. రూ.1800 కోట్లు ఆదాయం వచ్చింది. గీత కార్మికులకు కూడా 340 దుకాణాలు కేటాయించిన ఘనత మా కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది. మీ ప్రభుత్వంలో అమ్మిన అక్రమ, కల్తీ మద్యం నిల్వలన్నింటినీ డిపోల్లో పక్కన పెట్టాం..



టెస్ట్‌లు చేశాం.. విచారణలో అన్నీ బయటకు వస్తాయి.. డిస్టలరీల కరెంట్ బిల్లుల నుండి చాలా సూక్ష్మంగా విచారణ జరుగుతోంది.. 8400 బస్తాల పేదల బియ్యాన్ని కాకినాడ పోర్టు నుండి అక్రమ రవాణాకు పాల్పడిన వ్యక్తి పేర్ని నాని.. దోచుకున్న బియ్యానికి ఫైన్ కట్టేస్తే కేసు మాఫీ అయిపోదన్న విషయాన్ని పేర్ని నాని గమనించాలి.

## ఏపీలో కాంగ్రెస్ బలోపేతం కోసం రాహుల్, సోనియాను ఆహ్వానిస్తున్నాం..

- ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి

**అహ్మదాబాద్:** కాంగ్రెస్ పార్టీ ఈ దేశానికి ఎంతో అవసరం, పార్టీ బలపడాల్సిన అవసవరం ఉంది.. వక్ఫ్ బిల్లును బీజేపీ దౌర్జన్యంగా ఆమోదించింది. మైనారిటీల మనోభావాలు బీజేపీ దెబ్బ తీసిందని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా అన్నారు. బీజేపీ మత రాజకీయాలు చేస్తోంది. బీజేపీకి తెలిసిందల్లా విభజించు - పాలించు.. మతం పేరుతో, కులం పేరుతో విభజిస్తుందని ఆమె ఆరోపించారు. ఇంకా, ఆమె ఏమన్నారంటే.. మతం పేరుతో మంటలు పెట్టీ ఆ మంటల్లో చలి కాచుకుంటుంది. ఈ దేశంలో అన్ని వ్యవస్థలను బీజేపీ సొంత అవసరాలకు వాడు ^ంటుంది. చివరికి ఎన్నికల సంఘాన్ని సొంతం నడిపిస్తుంది.

ఈ దేశ సంపదను అదానీ, అంబానీకి దోచి పెడుతుంది. బీజేపీ దోపిడి అరికట్టాలి అంటే కాంగ్రెస్ అధికారంలో రావాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ. దేశ ప్రజల సంక్షేమం కాంగ్రెస్ కున్న చిత్తశుద్ధి. కాంగ్రెస్ నాటిన చెట్ల ఫలాలను బీజేపీ దుర్వినియోగం చేస్తుంది. దేశం



మొత్తం కాంగ్రెస్ బలపడుతుంది. ఆంధ్రప్రదేశ్ లో పార్టీ బలోపేతం కోసం రాహుల్, సోనియా అగ్రనేతలను ఆహ్వానిస్తున్నాం. ప్రతి నెల భారీ కార్యక్రమం ఉండేలా కసరత్తు చేస్తున్నాం.

## ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెరగాలి

- పైలట్ ప్రాజెక్టు కింద రంగారెడ్డి జిల్లాలోని మూడు గ్రామాలు
- రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి

**హైదరాబాద్:** రాష్ట్రంలో ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెరగాలన్నారు వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి. రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మూడు గ్రామాలను పైలట్ ప్రాజెక్టు కింద సాగువిస్తీర్ణం పెంచాలని సూచించారు. దానికి సంబంధించి రైతు కమిషన్ కావాలి అనేది గుర్తిచడం జరిగిందన్నారు. ఉద్యానవన పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు.

రంగారెడ్డి జిల్లాలో వర్షపాతం, నీటి వనరులు తక్కువగా ఉంటాయి కాబట్టి నీటి వినియోగం తక్కువగా ఉన్న పంటల సాగుచేయాలని సూచించారు. దానికి తగ్గట్టుగా అధికారులు రైతులకు దిశానిర్దేశం చేయాలన్నారు. FPOలను ఏర్పాటు చేసి రైతులను సంఘటితం చేయాలన్నారు. ఇదే తరహాలో రాష్ట్ర వ్యాప్తంగా కూరగాయలు ఆకుకూరలు పండ్లు పూల




కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు గోపాల్ రెడ్డి, భవానీ రెడ్డి, గడుగు గంగాధర్ తోపాటు మెంబర్ సెక్రెటరీ గోవిందు వ్యవసాయ, ఉద్యానవన, మార్కెటింగ్, నాబార్డ్ అధికారులు, కమిషన్ డీఏవో సంధ్యారాణి, అగ్రికల్చర్ అధికారి హరి వెంకట ప్రసాద్, ఎన్జీవోల ప్రతినిధులు హాజరయ్యారు.

ఇప్పటికే ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెంచడానికి పైలట్ ప్రాజెక్టు యాచారం మండలంలోని గడ్డమల్లయ్య గూడెం, మొండి గౌరెల్లి, చౌదరి గూడ గ్రామాలను ఎంపిక చేసుకున్నట్లు అధికారులు వివరించారు. ఆయా గ్రామాల్లో కూరగాయలు, ఆకు కూరలు పండించే రైతులకు ప్రభుత్వం నుండి ఏమి తోటల సాగు విస్తీర్ణం పెంచే దిశగా అధికారులు ప్రణాళికలు సిద్ధంచేయాలన్నారు. ఉద్యాన వన పంటలకు రాయితీలపై యంత్ర పరికరాలు, డ్రిప్ లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతు కమిషన్ ఆధ్వర్యంలో ఒకటిరెండు రోజుల్లో అధికారుల కో ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేయనుంది. వ్యవసాయ, ఉద్యానవన శాఖలతోపాటు మార్కెటింగ్, నాబార్డు, ఎన్జీవో ప్రతినిధులు ఉండనున్నారు. రైతు కమిషన్ నుండి ఒక అధికారికి కమిటీలో చోటు కల్పించనున్నారు. ఈ కమిటీ రంగారెడ్డి జిల్లాలో యాచారం మండలంలోని మూడు గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టు విజయవంతం చేయడానికి పనిచేయనుంది.

## కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి ఆయువుపట్టు

- ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

**మచిలీపట్నం, మహానాడు:** దేశంలో ఏ పార్టీకి లేనివిధంగా కోటికి పైగా సభ్యత్వలతో తెలుగుదేశం పార్టీ అసాధారణ రికార్డును సొంతం చేసుకుందని ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి సభ్యత్వం కార్డులను మంత్రి అందజేసి, మాట్లాడారు. టీడీపీ సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికి 5 లక్షల బీమా సదుపాయాన్ని పార్టీ ప్రవేశపెట్టిందన్నారు. టిడిపి సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు పార్టీ కొండంత భరోసాని కల్పిస్తుందని స్పష్టం చేశారు. 43 ఏళ్లగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ



అని గుర్తు చేశారు. సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులేనని మంత్రి చెప్పారు. సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు కొనకల నారాయణ, కృష్ణా జిల్లా ఎమ్మెల్యేలు

కృష్ణాజిల్లాలోని నియోజకవర్గాలలో చేపడుతున్న అభివృద్ధి అంశాలకు సంబంధించి జడ్పీ గెస్ట్ హౌస్‌లో ఆయా ఎమ్మెల్యేలతో మంత్రి వాసంశెట్టి సుభాష్ చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో ఆయా ఎమ్మెల్యేలు ప్రజలకు జవాబుదారీ తనంగా పనిచేయాలన్నారు. ముఖ్యంగా వారానికి ఒక రోజు గ్రీవెన్స్ డే నిర్వహించి ఎమ్మెల్యేలు ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచి.. ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు.

## వచ్చే విద్యా సంవత్సరానికి తొండూరు ఎంజేపీ కళాశాల రెడీ

- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**పులివెందుల:** వచ్చే విద్యా సంవత్సరం నాటికి అసంపూర్తిగా నిలిచిపోయిన తొండూరు ఎంజేపీ స్కూల్, బాలికల జూనియర్ కళాశాల పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు.

జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, పులివెందుల టీడీపీ నియోజక వర్గ ఇన్చార్జి బీటెక్ రవితో కలిసి తొండూరు ఎంజేపీ స్కూల్, బాలికల జూనియర్ కళాశాలను మంత్రి సవిత మంగళవారం పరిశీలించారు. ప్రతి భవనం, ఇతర గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎంతమేర పనులు జరిగాయి.

నిధులు ఏ మేరకు అవసరమో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. రాష్ట్రంలో గురుకుల విద్యకు అన్న ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. కార్పొరేట్ కు ధీటుగా బీసీ విద్యార్థులకు విద్య అందించాలనే లక్ష్యంతో ఎంజేపీ స్కూళ్ల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారన్నారు.

2014-19 మధ్య కాలంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, 65 ఎంజేపీ స్కూళ్లను సీఎం చంద్రబాబు నాయుడు మంజూరు చేశారన్నారు. ఆనాడు మంజూరు స్కూళ్లల్లో తొండూరు ఎంజేపీ కళాశాల ఒకటన్నారు. వెయ్యి మంది విద్యార్థులు విద్య అభ్యసించేలా విశాల ప్రాంగణంలో స్కూల్, కళాశాల నిర్మాణం చేపట్టామన్నారు. 2019 తరవాత వచ్చిన జగన్ పట్టించుకోకపోవడంతో, తొండూరు ఎంజేపీ కళాశాల అసంపూర్తిగా నిలిచిపోయిందన్నారు. ఇదే విషయమై అసెంబ్లీ సమావేశాల్లోనూ చర్చించామన్నారు.






### రూ.10 కోట్లు మంజూరుకు కృషి

తొండూరు ఎంజేపీ కళాశాల పూర్తికి రూ.10 కోట్లు అవసరమని అధికారులు తెలిపారని మంత్రి సవిత వెల్లడించారు. ఇదే విషయమై సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరుకు కృషి చేస్తానన్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన తొండూరు ఎంజేపీ స్కూల్ నిర్మాణ పనులు పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఇటీవల అసంపూర్తిగా నిలిచిపోయిన కొన్ని ఎంజేపీ స్కూళ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.

### బీసీ విద్యార్థులను గాలికొదిలేసిన జగన్

నా బీసీలు...అంటూ వెనుబడిన తరగతుల ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిన జగన్, వారిని పట్టించుకోవడం మానేశాడని మంత్రి సవిత మండి పడ్డారు. చివరికి బీసీ విద్యార్థులను, వారి చదువులను సైతం గాలికొదిలేశారన్నారు. 2014-19లో టీడీపీ ప్రభుత్వం మంజూరు చేసిన ఎంజేపీ స్కూళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయకుండా పట్టించుకోలేదన్నారు.

సొంత నియోజక వర్గంలోని తొండూరు ఎంజేపీ కళాశాల నిర్మాణం కూడా పూర్తి చేయకపోవడం దారుణమన్నారు.

ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలతో పాటు పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, రోడ్లు భవనాల శాఖ ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, ఈఈ మాధవి, డీఈ జగదీశ్వర్ రెడ్డి, విద్యాశాఖ, బీసీ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పలాసలో.. ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ కలకలం

**పలాస:** శ్రీకాకుళం జిల్లా పలాస సమీపంలో ఫలక్‌నామా ఎక్స్‌ప్రెస్ బోగీలు విడిపోవటంతో.. ప్రయాణికులు కంగారెత్తారు. సుమారు గంట పాటు ఆందోళన చెందారు. ఒక రకంగా మంగళవారం భారీ ప్రమాదం తప్పింది. వేగంగా ఫలక్ నుమా ఎక్స్ప్రెస్ దూసుకు పోతుంటే.. అకస్మాత్తుగా ట్రెయిన్ నుంచి బోగీలు విడిపోయాయి. ఇంజన్తో కొన్ని బోగీలు వెళ్లిపోతే.. మరి కొన్ని బోగీలు విడిపోయాయి.

ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి సికింద్రాబాద్ నుంచి హౌరా ఫలక్ నుమా ఎక్స్ప్రెస్ మందస-సున్నాదేవి మధ్యలోకి చేరే సరికి బోగీలు విడిపోయాయి. ఈ విషయం తెలియడంతో వెంటనే రైల్వే అధికారులు అప్రమత్తమయ్యారు. 8వ బోగీ వద్ద ప్రమాదం జరగ్గా.. 15 బోగీలు ఇంజనుతో సహా వెల్లిపోయాయి. ఘటన స్థలానికి రైల్వే సిబ్బంది చేరుకుంది. విడిపోయిన భోగీలను ట్రెయిన్ కు అమర్చారు. ఈ ఘటనలపై రైల్వే అధికారులు విచారణ చేపట్టారు.



## రజతోత్సవ సభలో రాజధాని సత్తా చాటదాం

- మాజీ మంత్రి తలసాని పిలుపు
- గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ నేతల భేటీ

**హైదరాబాద్:** పండుగ వాతావరణంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ స్థాయి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు సురభి వాణి దేవి, శంభీపూర్ రాజు, దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యే లు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, మాధవరం కృష్ణారావు, పలు నియోజకవర్గ ఇంచార్జిలు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. ఈ నెల 27 వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని డివిజన్‌లలో పార్టీ పతాకాలను ఆవిష్కరించడం జరుగుతుందని అన్నారు. పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా అదేరోజు వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లనున్నట్లు చెప్పారు. బహిరంగ సభకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసేందుకు రేపటి నుండి నియోజకవర్గ స్థాయి సమావేశాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఈ నెల 20 వ తేదీన గ్రేటర్ హైదరాబాద్ జనరల్ బాడీ నిర్వహించడం జరుగుతుందని, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిధిగా హాజరవుతారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి గా



కేసీఆర్ నాయకత్వంలో ఆదర్శవంతమైన పాలనతో అభివృద్ధిలో దేశానికే తెలంగాణ ను రోల్ మోడల్‌గా నిలిపారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని పేర్కొన్నారు. వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో హాజరై కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని పిలుపునిచ్చారు.

06

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 09, ఏప్రిల్ 2025





## ఉచిత సిలిండర్లు అర్హులకు అందేలా చూడాలి

● పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్

**అమరావతి, మహానాడు:** సాగునీటి పారుదలకు అవసరమైన చర్యలు తీసుకోవడం తో పాటు నియోజకవర్గంలో లిఫ్ట్ ఇరిగేషన్‌లు 36 ఉన్నాయ అందులో 12 మాత్రమే పని చేస్తున్నాయన్న మిగిలినవి పని చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. అమరా వతిలో మంగళవారం పెదకూరపాడు శాసన సభ్యుడు భాష్యం ప్రవీణ్ అధ్యక్షతన నియోజకవర్గంలోని అన్నీ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రవి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వేసవి కాలంలో వచ్చే నీటి సమస్యలను ఎదుర్కొనేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనలు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో చెరువులను ఆక్రమించి వ్యవసాయం చేస్తున్నారని అన్ని గ్రామాల్లో సర్వే చేసి చెరువులు అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. పేదలకు ఉపాధి కల్పించడమే ఉపాధి హామీ పథకం లక్ష్యమని ఈ లక్ష్యం నెరవేరేలా అధికారులు పని చేయాలని కోరారు. పంచాయతీ రాజ్ అభివృద్ధి పనులను నాణ్యతా లోపం లేకుండా చూడాలని కోరారు.

ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు మాట్లాడుతూ ఎంపీ ల్యాండ్స్ కింద జరిగే పనులను సి ఆర్ డి ఎ పరిధిలో ఉందని చెప్పి నిలిపివేస్తున్నారని, ఎంపి ఫండ్స్ తో జరిగే పనులపై సమీక్ష చేయాలని కోరారు. మండలానికి రెండు కొత్త హాస్టళ్లు ఏర్పాటు చేసేలా అధికారులు పని చేయాలన్నారు. కలెక్టర్ పి.అరుణ్ బాబు మాట్లాడుతూ రానున్న విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చేరే వారి సంఖ్య పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

సమావేశంలో జేసీ సూరజ్ గనోరే, జిల్లా రెవిన్యూ అధికారి మురళి, రెవిన్యూ డివిజినల్ అధికారి రామణా కాంత రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కురుడి శివాలయంలో పవన్ కళ్యాణ్ అభిషేకార్చనలు

● గిరిజన గ్రామస్తుల కోరిన మేరకు కురుడి గ్రామ సందర్శన

**అరకు:** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అరకు నియోజకవర్గం పరిధిలోని కురుడి గ్రామంలో కొలువైన శ్రీ భ్రమరాంబ సమేత మల్లి కార్జున స్వామిని దర్శించుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం కురుడి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని శివాలయానికి వెళ్లి స్వామి వారి అభిషేకంలో పాల్గొన్నారు.

గ్రామస్తురాలు శ్రీమతి రాములమ్మ, ఆలయ కమిటీ సభ్యులతో కలసి పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం ఆలయ అర్చకులు పవన్ కళ్యాణ్ కి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అడవితల్లి బాట కార్యక్రమ ప్రారంభోత్సవం సమయంలో పవన్ కళ్యాణ్ కి కలిసిన కురుడి గ్రామ గిరిజనులు తమ ఊరి శివాలయంలో దర్శనం చేసుకుని వెళ్లాలని కోరగా, వస్తానని హామీ ఇచ్చారు.

అనంతరం రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. కురిడి గ్రామ అభివృద్ధి నిమిత్తం సొంత నిధుల నుంచి రూ. 5 లక్షలు ప్రకటించారు.



పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, పర్యాటకశాఖ సంయుక్త కార్యా చరణలో గ్రామంలో ప్రకృతి వ్యవసాయం, టూరిజంకి ప్రోత్సాహకాలు కల్పించడం ద్వారా ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## శవ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ జగన్ రెడ్డి

◆ ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మహానాడు:** రాష్ట్రంలో వైసీపీ శవ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని, ఎక్కడ శవం దొరికితే అక్కడ జగన్ రెడ్డి గెద్దలా మారి, ఊసరవెల్లి లాగా తన రంగును, మాటను మారుస్తున్నారని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత కూడా జగన్ రెడ్డి తీరులో ఎటువంటి మార్పు కనిపించటం లేదు, ఐదేళ్ల పాలనలో చేసిన అరాచకాలకు విసుగుచెందిన ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా ఇవ్వలేదనే విషయం తెలిసినా.. వైసీపీ తనతీరును మార్చుకోవడం లేదని విమర్శించారు.



వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నేతలే హత్యలు, హత్యాచారాలు, లైంగిక వేధింపులకు పాల్పడితే నోరు మెదపని జగన్ రెడ్డి ప్రస్తుతం ఆధారాలు లేకుండా ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయని ఎమ్మెల్యే మండి పడ్డారు. జగన్ రెడ్డి అధికారంలో ఉన్నపుడు అన్ని వ్యవస్థలను వాడుకొని, ఇప్పుడు అదే వ్యవస్థ పై దాడి చేయడం అనేది ప్రజాస్వామ్య రాజకీయ నేత లక్షణం కాదన్న విషయాన్ని తెలుసు కోవాలన్నారు.

## జాబ్ మేళా క్యాలెండర్ ఆవిష్కరణ

**అమరావతి, మహానాడు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో 2025- 2026 వార్షిక జాబ్ మేళా క్యాలెండర్‌ని అమరావతిలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయులు, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.









# వాలంటీర్ల పేరుతో వైసీపీ వంచన!

- ఈ పోస్టుకు ఎలాంటి అధికారిక జీవోలు లేవు
- ప్రభుత్వ ఉద్యోగాలు అంటూ యువతను మోసం చేశారు
- వాలంటీర్లకు గతంలో ఇచ్చిన హామీపై క్యాబినెట్ లో పలుమార్లు చర్చించాం
- ఏజెన్సీ ప్రాంతంలో ఉమ్మడి సేంద్రియ వ్యవసాయం పెరగాలి
- కేరళ తరహా పర్యాటకం ఇక్కడ అధికమవ్వాలి
- కురిడి రచ్చబండలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**కురిడి,మహానాడు:**

వాలంటీర్లకు ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగా వేతనాలు పెంచడంపై మొదటి క్యాబినెట్ సమావేశంలోనే చర్చించాం. అయితే వాలంటీర్లకు సంబంధించి గత ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి జీవోలు ఇవ్వలేదు. సరైన ఉత్తర్వు పత్రాలను, జీతభత్యాలను లేకుండానే వారిని నియమించింది. గౌరవ వేతనాలు విచిత్రంగా ఎక్కడ నుంచి అందిం చిందో కూడా తెలియని పరిస్థితి కనిపించింది. నేను ఈ విషయంపై చర్చకు తీసుకురాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా, ఐటీ శాఖల మంత్రి లోకేష్ పరిశీలన చేసి వాలంటీర్లకు సంబంధించి ఎలాంటి అధికారిక నియామకాలు జరగలేదని గుర్తించారు.



వాలంటీర్ల ఉద్యోగాల పేరుతో గత వైసీపీ ప్రభుత్వం వారిని నిలువునా వంచించిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వాలంటీర్లను సేవ చేయడానికి తీసుకొని గౌరవ వేతనాల పేరుతో అనధికారిక చెల్లింపులు జరిపినట్టు తెలుస్తోందన్నారు. పేరుకు ప్రభుత్వ ఉద్యోగాలు అని నమ్మించి, పూర్తిగా వారు ఏ కోవలోకి చెందకుండా పని చేయించుకున్నారని స్పష్టం చేశారు. అసలు జీతాలు ఎక్కడ నుంచి వచ్చాయో వాలంటీర్లు అంతా సంఘ నాయకులను ప్రశ్నించాలని, విచిత్రమైన అకౌంటింగ్ తో యువతను నిలువునా మోసం చేసిన ఘనత గత ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.

యువత జీవితాలు బాగుండాలని కలలు కనే వ్యక్తినని, వాలంటీర్లను ఆదుకునే విషయంలో సరైన దారి వెతుకుతామని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం కురుడి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు చెప్పిన సమస్యలు అసాంతం విన్నారు. వాటిని రాసుకున్నారు. అనంతరం సమస్యలపై అధికారులకు తగు సూచనలు చేసి పరిష్కార మార్గాలు వెతకాలని చెప్పారు. ఈ సందర్భంగా కొందరు యువత వాలంటీర్ల సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు.

ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ "వాలంటీర్ అనే పేరును వైసీపీ ప్రభుత్వం అతి తెలివితో పెట్టింది. వాలంటీర్ అంటే స్వచ్ఛందంగా సేవ చేయడానికి ముందుకు వచ్చిన వారు అని అర్థం. కానీ ప్రచారం మాత్రం ప్రభుత్వ ఉద్యోగమని మభ్యపెట్టి యువతను మోసం చేశారు. కనీసం వారికి ఎక్కడ నుంచి జీతాలు ఇచ్చారో కూడా ఆర్థిక శాఖ వద్ద నివేదిక లేదు. యువతను పూర్తిగా వంచించి వైసీపీ పబ్బం గడుపుకొంది.

### ఏజెన్సీలో వైసీపీ కనీసం 100 కిలోమీటర్ల రోడ్లు వేయలేదు

కూటమి ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలు అధికంగా ఉన్న జిల్లాల్లో రూ. వెయ్యి కోట్ల ఖర్చుతో రోడ్లను నిర్మిస్తోంది. ప్రస్తుతం రూ. 400 కోట్లు ఖర్చు చేశాం. మరో రెండు, మూడు నెలల్లో రూ. 600 కోట్లు రోడ్ల నిర్మాణం నిమిత్తం ఖర్చు చేయబోతున్నాం. వైసీపీ తన ఐదేళ్ల పాలన కాలంలో ఏజెన్సీ ప్రాంతంలో కనీసం వంద కిలోమీటర్ల రోడ్లను వేయలేకపోయింది. మొత్తం వ్యవస్థలను వైసీపీ ప్రభుత్వం అస్తవ్యస్తం చేసింది. ఎవరికి ప్రశాంతత లేకుండా పరిపాలించారు. వాలంటీర్ల దగ్గర నుంచి ప్రజలను, వ్యవస్థలను త్రిశంకు స్వర్గంలో పెట్టారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దడానికే సమయం సరిపోతోంది. నాకు తెలిసినంత వరకు మద్యంలో రూ. 25 వేల కోట్ల అవినీతి జరిగింది. దొరికినకాడికి దొరికినట్టుగా దోచేశారు.

### పోషకాహార లోపంపై దృష్టి సారిస్తాం

ఏజెన్సీ గ్రామాల్లో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి బాధితులు అధికంగా ఉన్నట్టు అధికారులు చెప్పారు. జన్యు లోపాలు, ఇతర కారణాలతో పుట్టే పిల్లలకు పోషకాహార లోపం ఉన్నట్లు నా దృష్టికి వచ్చింది. దీనిని అధిగమించడానికి దృష్టి సారిస్తాం. మెరుగైన పోషక పదార్థాలు పిలల్లకు అందించేందుకు అంగన్వాడీలతో అనుసంధానం చేసి ప్రత్యేక పోషక పదార్థాలు అందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి మాట్లాడతాను. పాడేరులో కూడా గర్భిణులకు సంబంధించి ఆసుపత్రిలో సరైన వసతులు లేవని నా దృష్టికి వచ్చింది. స్కానింగ్ పనిచేయడం లేదని, రేడియోలజిస్ట్ లేరని తెలిసింది. దీనిపై జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యేలా చూస్తాను.

### ఉమ్మడి వ్యవసాయంపై దృష్టి సారించాను

ఉద్యోగ అవకాశాలు కావాలని యువత కోరుతున్నారు. దీనిపై కూటమి ప్రభుత్వం ప్రధానంగా దృష్టిసారించింది. పనిచేయాలన్న బలమైన తపన ఉన్న వారికి సరైన ఉపాధి, ఉద్యోగం చూపించాలన్నది కూటమి ప్రభుత్వ ధ్యేయం. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో ఉమ్మడి వ్యవసాయం మెరుగైన ఫలితాలు ఇస్తుంది. ఇక్కడ ఉండే భూమిని ఉపయోగించుకొని సేంద్రియ వ్యవసాయం చేస్తే మార్కెట్ లో మంచి డిమాండ్ ఉంది. కురిడి గ్రామంలో 400 ఎకరాలకుపైగా భూమి ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. అలాంటి భూమిలో ఔషధ మొక్కలు, పండ్లు, పూల పంటలు వేస్తే అధికంగా ఆదాయం వస్తుంది. పని చేయకుండా డబ్బులు రావాలంటే ఈ రోజుల్లో కుదిరే పని కాదు. ఉపాధి కల్పించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. మీ తెగల పెద్దలంతా కలిసి ఓ ఒప్పందానికి వచ్చి ఉమ్మడి వ్యవసాయం చేస్తే మంచి ఆదాయం వస్తుంది. యువతకు సరైన ఉపాధి దొరుకుతుంది.

### కురిడి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేద్దాం

ఏజెన్సీలో 2.5 లక్షల ఎకరాల భూమిలో కాఫీ పంట వేస్తున్నామన్నారు. మరో లక్ష ఎకరాల కాఫీ పంట సాగు చేసేందుకు జిల్లా కలెక్టర్ జాతీయ ఉపాధి హామీ పథకం కింద అనుమతి కల్పించాలని కోరారు. పది సెంట్ల భూమి ఉంటే పంచాయతీరాజ్ పరిధిలో నరేగా నిధులు నుంచి నిధులు ఇచ్చి, దాని నుంచి ఆదాయం పొందే మార్గాలను మేం చూపిస్తాం. మన ఇంటి పెరట్లో సాగు చేసుకునే విధంగా, శ్రద్ధగా పంటలను వేస్తే మంచి ఆదాయం లభిస్తుంది. దీనికి అన్ని విధాల నేను సహకరిస్తాను. మరోసారి



పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలను నుంచి అధికారులను పంపించి సాగు పద్ధతులు గురించి మీకు వివరించే ఏర్పాట్లు చేస్తాను.

మొదటగా కురిడి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేసి ప్రయోగాత్మకంగా ఉమ్మడి సాగు గ్రామంగా తీర్చిదిద్దుదాం. మీరు వేసే పంటలు మార్కెట్ కు వెళ్లేలా విశాఖపట్నం నుంచి ఇతర ప్రాంతాలకు ఎగుమతి అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తారు. కురిడి గ్రామం నా ప్రస్థానానికి దారి చూపించిన గ్రామం. కాబట్టే గుర్తుపెట్టుకొని ఇక్కడికి వచ్చాను. కురిడి గ్రామ అభివృద్ధికి నా సొంత నిధుల నుంచి రూ. 5 లక్షలు ప్రకటిస్తున్నాను. గ్రామంలో ఇతర సమస్యలను కూడా ప్రాధాన్య క్రమంలో పరిష్కరించుకుందాం. నాకు కాస్త సమయం ఇవ్వండి.

### సాంస్కృతిక పర్యాటకం పెంచుదాం

సినిమా, టీవీ సీరియల్స్ రూపొందించే వారికి ఉపయోగపడేలా వసతులు ఏర్పాటు చేయాలి. హోం స్టేలను ఏర్పాటు చేసుకోండి. దీనివల్ల ఆదాయం, అభివృద్ధి రెండూ జరుగుతాయి. సినిమా షూటింగ్ ల సమయంలో స్థానికులకు ఉపాధి దొరుకుతుంది. టూరిజం శాఖ నుంచి పక్కా ప్రణాళికతో ఇక్కడ అభివృద్ధి, షూటింగులు పెంచేలా చర్యలు తీసుకుంటాం. స్థానికంగా ఉండే భాషలు, సంప్రదాయాలు విరాజిల్లేలా పర్యటకం అభివృద్ధి చెందాలి. దీనివల్ల స్థానిక యువత ఉపాధి పొందాలి. పర్యటకం అభివృద్ధి చెందే సమయంలో ప్రకృతికి ఏ మాత్రం విఘాతం కలగకూడదు.

ప్రకృతి అందాలు మరింత పెంచేలా నిర్మాణాలు ఉండాలి. పర్యావరణం రక్షించే అభివృద్ధి ప్రస్థానం అన్నింటా అవసరం. సిమెంట్ నిర్మాణాలు ఇష్టానుసారం చేపట్టడం వల్ల సహజ సిద్ధమైన అందాలు మాయమవుతాయి. ఈ విషయంలో తగు జాగ్రత్తలు పాటించి ఏజెన్సీ ప్రాంతంలో ఏ మాత్రం విధ్వంసం లేకుండా ముందుకు వెళ్లాలి.

### కేరళ తరహాలో ప్రత్యేక అభివృద్ధి

కేరళ రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతాల్లో జరిగే ప్రత్యేక గ్రామ దేవతల ఉత్సవాలకు విదేశాల నుంచి కూడా పర్యాటకులు తరలి వస్తుంటారు.



వారి సంస్కృతిని ప్రతిబింబిస్తూ నమ్మిన దేవతలకు మనస్ఫూర్తిగా ఉత్సవం చేసే కార్యక్రమాన్ని అంతా కలిసి పండగలా చేస్తారు. అలాంటి సాంస్కృతిక టూరిజం మన ఏజెన్సీ ప్రాంతంలోనూ రావాలి. మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించుకుంటూ ఉత్సవాలను నిర్వహించుకునే పర్యాటకం పెరగాలి. కుల ధ్రువీకరణ పత్రాలు కోసం చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని నా దృష్టికి వచ్చింది. ఈ రోజు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తాను. వ్యసనాలు, గంజాయి వద్దు. గంజాయి కంటే తులసి, మారేడు మొక్కలు నాటడం మంచిది.

మేం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాం. మీకు సమస్యలు ఉంటే వాటిని తీర్చడానికి మేం పని చేస్తాం. తప్పు జరిగినప్పుడు మాట పడటానికి కూడా సిద్ధంగానే ఉన్నాం. నాకు మొదట నుంచి ప్రకృతి అంటే ప్రేమ, అడవి అంటే అభిమానం. నేను గిరిజనుడుగా పుట్టలేదు కానీ నాలో గిరిజన మనస్తత్వం ఉంది. అడవి బిడ్డల ఆక్రందన, వేదన నా మనసుకు ఎప్పుడు తాకుతూనే ఉంటాయి. వారి కష్టం నా కష్టం అనుకుంటాను. అడవి బిడ్డల ప్రేమ, అభిమానం నా మనసుకు ఎప్పుడూ తాకుతూనే ఉంటుంది" అన్నారు.

ఈ కార్యక్రమంలో యలమంచిలి శాసన సభ్యుడు సుందరపు విజయ్ కుమార్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దార్, ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ ఎస్.దొన్ను దొర, జనసేన నాయకులు శ్రీ వంపూరు గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 09, ఏప్రిల్ 2025 ||

# హెలికాప్టర్ రెక్కలు విరిచిన వైసీపీ అభిమానులు!

- ఆ తర్వాత పైలెట్ బ్యాగ్ చోరీ
- హెలికాప్టర్ వీడి, రోడ్డు మార్గన బెంగళూరుకు వైఎస్ జగన్ పయనం

**రాప్తాడు, మహానాడు:** వైసీపీ అభిమానులు హెలికాప్టర్ రెక్కలు విరిచి, పైలెట్ బ్యాగ్ ను ఎత్తుకుపోయారు. ఈ సంఘటన ఏపీలో మంగళ వారం చోటుచేసుకుంది.

రాప్తాడు నియోజకవర్గం లో చనిపోయిన కార్యకర్తను పరామర్శించడానికి వచ్చిన జగన్ హెలికాప్టర్ ను అత్యుత్సాహంతో వైసీపీ అభిమానులు చుట్టుముట్టారు. ఈలలు, కేకలతో అరుస్తూ హెలికాప్టర్ డోర్లు లాగి అందులో ఉన్న పైలెట్ బ్యాగును ఎత్తుకుపోయారు. హెలికాప్టర్ రెక్కను ఎగిరి అందుకుని వంకరలు తిప్పారు. దీనితో భయపడిన జగన్ ఆ హెలికాప్టర్లో ప్రయాణించడం అంత సేఫ్ కాదని రోడ్డు మార్గాన బెంగుళూరు వెళ్లిపోయారు.



# పంచాయతీల సమస్యలు పరిష్కరిస్తాం!

- గ్రామసీమల అభివృద్ధే కూటమి ధ్యేయం
- సర్పంచుల సమస్యలపై మంత్రివర్గంలో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తాం
- ఏపీ సర్పంచుల సంక్షేమ సంఘం, గిరిజన సర్పంచులతో సమావేశం ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**అరకు, మహానాడు:**

గ్రామ పంచాయతీల సమస్యలు వినేందుకు, పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్



స్పష్టం చేశారు. పంచాయతీల సమస్యలపై మంత్రివర్గంలో చర్చించి పరిష్కారానికి అవకాశం ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాల్లో గ్రామ పంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని తెలిపారు. మంగళవారం అరకులో ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం నాయకులు, అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన గిరిజన గ్రామాల సర్పంచులు పవన్ ని కలిశారు.



గ్రామ పంచాయతీలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. విద్యుత్ బిల్లులపై వడ్డీలు వేసి మరీ పంపుతుండడంతో పంచాయతీలు ఇబ్బందులు పడుతున్నాయని, మైనర్ పంచాయతీలకు ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని పునరుద్ధరించాలని కోరారు. గత కూటమి ప్రభుత్వంలో విద్యుత్ బిల్లులు కట్టాలని సర్పంచులకు నోటీసులు వచ్చేవని, వైసీపీ హయాంలో విద్యుత్ బిల్లుల పేరిట చెప్పాపెట్టకుండా అకౌంట్లు ఖాళీ చేశారని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన గూడెం/తాండాలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించి నిధులు మంజూరు చేయాలంటూ అర్జీ సమర్పించారు. గిరిజన గ్రామాల్లో ఇళ్ల





నిర్మాణానికి ఇచ్చే సాయాన్ని రూ. 5 లక్షలకు పెంచాలని కోరారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులతో పాటు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలని కోరారు.

ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉపాధి, మౌలిక వసతుల కల్పనపై చర్చించేందుకు గిరిజన గ్రామాల సర్పంచులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తానని తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులు, రాష్ట్రం నుంచి రావాల్సిన నిధుల విడుదల అంశంలోనూ సానుకూలంగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు అధ్వర్యంలో అఖిల భారత పంచాయతీ పరిషత్ ఉపాధ్యక్షుడు జాస్తి వీరాంజనేయులు, అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు, గిరిజన గ్రామాలకు చెందిన సర్పంచులు పాంగి సునీత సురేష్, పెట్టెలి సునీత, పెట్టలి దాసు బాబు తదితరులు సమస్యలను పవన్‌కి పంచాయతీల సమస్యలని వివరించిన వారిలో ఉన్నారు.

# పీ- 4తోనే పేదరిక నిర్మూలన సాధ్యం

- సీఎం తన విజన్‌తో పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారు
- డెహ్రాడూన్ చింతన్ శివిర్ సమావేశంలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**డెహ్రాడూన్:** పి–4తోనే పేదరిక నిర్మూలన సాధ్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన విజన్‌తో ఆంధ్రప్రదేశ్‌లో పేదరి కాన్ని నిర్మూలించేందుకు కృషి చేస్తున్నట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి వీరేంద్ర కుమార్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాల సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులతో ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్ లో రెండు రోజుల పాటు చింతన్ శివిర్ సమావేశం నిర్వహించారు. రెండవ రోజు సమావేశంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న పి – 4 పై ప్రజెంటేషన్ మంత్రి ఇచ్చారు. ఈ ప్రజెంటేషన్ ని ఇతర రాష్ట్రాల మంత్రులు, అధికారులు ఆసక్తిగా తిలకించారు. ప్రజెంటేషన్ అనంతరం మంత్రి మాట్లాడుతూ....సీఎం చంద్రబాబు నాయుడు తన విజన్ తో ఏపీలో పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారు. విజన్ 2047 లో భాగంగా ఉగాది నాడు పి – 4 పథకం ప్రారంభించి పేదలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు. సమాజంలో 10 శాతం ఉన్న సంపన్నులు 20 ఉన్న పేదల అభివృద్ధికి సహకరించాలి. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రత్యేకంగా ఈగల్ వ్యవస్థ తీసుకొచ్చి ఈగల్ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశాం. జిల్లా ఆస్పత్రులు, మెడికల్ కాలేజీల్లో డి ఎడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేసి సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామని వివరించారు.

దేశంలోనే పెద్ద మొత్తంలో సామాజిక భద్రత ఫించన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో వృద్ధులకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల నుంచి రూ.15 వేలు ఫించన్ అందిస్తున్నాం. పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అనుసంధానంతో పారిశుద్ధ్య నిర్వహణను మిషన్ల ద్వారా నిర్వహించేందుకు కృషి చేస్తున్నాం. ఇళ్ల నిర్మాణం కోసం కేంద్రం పీఎంఏవై కింద ఇచ్చే దానికి అదనంగా ఎస్టీలకు రూ. 75 వేలు, ఎస్సీలకు రూ. 50 వేలు ఏపీలో కూటమి ప్రభుత్వం ఇస్తోంది. పీఎం ఆదర్శ గ్రామ యోజన కింద కేంద్ర ప్రభుత్వం గ్రామానికి ఇస్తున్న రూ. 21 లక్షల్ని రూ.75 లక్షలు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నా.

పుట్టుకతోనే పిల్లల్లో ఆటిజం, వినికిడి లోపాలు గుర్తించేందుకు ప్రత్యేక పరికరాల్ని ప్రతి మెడికల్ కాలేజీల్లో ఏర్పాటు చేసేందుకు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ సహకారం తీసుకోవాలి. వృద్ధులకు, ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు ఇస్తున్నాం. వృద్ధుల కోసం అన్ని జిల్లాల్లో



వృద్ధాశ్రమాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. రూ. 143 కోట్లతో సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మతులు చేయిస్తున్నామని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వీరాంజనేయ స్వామి అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి మంత్రి డోలా ధన్యవాదాలు తెలిపారు.

# 95523 00009 సేవ్ చేసుకోండి!

- 15 నుంచి ఇంటింటికీ మన మిత్ర
- సచివాలయ సిబ్బందిచే ప్రజలకు అవగాహన కార్యక్రమం
- పర్యవేక్షణ బాధ్యతలు జిల్లా కలెక్టర్లకు
- కరపత్రాలు, వీడియో సందేశాలను సిద్ధం చేసిన ప్రభుత్వం
- రాష్ట్రంలో ప్రతి ఒక్కరి మొబైల్‌లో మనమిత్ర నంబరు ఉండేలా చూడటం
- ప్రజలందరూ వాట్సాప్ గవర్నెన్స్ సేవలు ఉపయోగించుకునేలా చేయడమే ప్రభుత్వలక్ష్యం
- ప్రస్తుతం 250కిపైగా సేవలు అందుబాటులో
- రాబోయే రోజుల్లో వెయ్యికిపైగా సేవలందించనున్న ప్రభుత్వం
- ఇది ఎంతో భద్రతతో కూడుకున్నది

**అమరావతి, మహానాడు:** ప్రజల చేతిలో ప్రభుత్వం అనే ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం మన మిత్రపేరుతో తీసుకొచ్చిన వాట్సాప్ గవరెన్స్ నంబరు 9552300009 రాష్ట్రంలోని పౌరులందరూ తమ మొబైల్ ఫోన్లలో మనమిత్ర పేరుతో తప్పనిసరిగా సేవ్ చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు విజప్తి చేసింది. ప్రజలెవ్వరూ కూడా తమ పనుల కోసం తమకు కావాల్సిన ధ్రువీకరణ పత్రాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా కేవలం తామున్న చోటునుంచే తమ సెల్ ఫోనులోని మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా క్షణాల్లో ప్రభుత్వం నుంచి తమకు కావాల్సిన సేవలు పొందే సదుపాయాన్ని ప్రభుత్వం పౌరులకు కల్పిస్తోంది.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకను గుణంగా ఐటీ, ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనల నుంచి



వాట్సాప్ గవర్నెన్స్ అనే వినూత్న సౌలభ్యాన్ని ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. మన మిత్ర పేరుతో మెటా వారి సహకారంతో తీసుకొచ్చిన ఈ వాట్సాప్ గవర్నెన్స్ ఇప్పటికే ప్రజామన్ననలు చూరగొంటోంది. దీన్ని ప్రజలకు మరింత చేరువగా తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 15వ తేదీ నుంచి ఇంటింటికీ మన మిత్ర పేరిట స్పెషల్ డ్రైవ్ నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని జిల్లాల్లోని సచివాలయ సిబ్బంది తమ సచివాలయ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లీ ఆ ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరి మొబైల్ ఫోనులో మనమిత్ర పేరిట వాట్సాప్ గవర్నెన్స్ నంబరు 9552300009 సేవ్ చేయిస్తారు. అలాగే ఈ వాట్సాప్ గవర్నెన్స్ ను ఎలా ఉపయోగించాలి, దాని ద్వారా ప్రభుత్వ సేవలు ఎలా పొందాలి అనే దానిపైన ఆ కుటుంబంలో ఉన్నవారందరికీ అవగాహన కల్పిస్తారు.

### ప్రత్యేక కరపత్రం, వీడియో సందేశం

ఇంటింటికీ మన మిత్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ పైన పూర్తి అవగాహన కల్పించేలా ఐటీ, ఆర్టీజీ శాఖలు కరపత్రం, ప్రత్యేక వీడియో సందేశాలను సిద్ధం చేశాయి. వీటిని క్షేత్రస్థాయిలో సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికీ తీసుకెళ్లి ఆ కుటుంబ సభ్యులకు ఆ కరపత్రాలు పంచడమే కాకుండా, ఆ వీడియో సందేశాన్ని కూడా వారి వాట్సాప్ లకు షేర్ చేయడం, ఆ గ్రామంలోని వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫాంల్లో షేర్ చేయడం లాంటివి చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమాన్ని ఆయా జిల్లాల్లో కలెక్టర్లు పర్యవేక్షిస్తారు. వాట్సాప్ గవర్నెన్స్ నంబరు ప్రజలకు బాగా గుర్తుండిపోయేలా జిల్లా స్థాయిలో, గ్రామ స్థాయిలో కూడా విస్తృతంగా ప్రాచుర్యం కల్పిస్తారు.

### 250కి పైగా సేవలు అందుబాటులోకి...

ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వం 250 రకాల సేవలను అందిస్తోంది. జూన్ 12వ తేదీకల్లా 500లకుపైగా సేవలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. తరువాత దశల్లో మొత్తం 1000కి పైగా సేవలు ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిం చాలన్నదే ప్రభుత్వ అంతిమ లక్ష్యం. ప్రజలెవ్వరూ కూడా ప్రభుత్వం నుంచి పొందవలచిన సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండా జనన, మరణ ధ్రువీకరణ పత్రాల మొదలు, ప్రభుత్వం జారీ చేసే అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలను తమ వాట్సాప్ ద్వారా ఇట్టే డౌన్‌లోడు చేసుకునే సదుపాయం కల్పిస్తోంది. తమ ఆధార్ అనుసంధాన మొబైల్ నంబరు సాయంతో ఈ సేవలు క్షణాల్లో పొందవచ్చు.

ఈ దిశగా ప్రభుత్వంలోని అన్ని శాఖలను ప్రభుత్వ యంత్రాగాన్ని సమాయాత్తం చేస్తున్నారు. కేవలం ఇవే కాకుండా బస్ టికెట్లు రిజర్వు చేసుకోవడం, విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్ను, నీటి పన్ను లాంటి చెల్లిం పులు కూడా సులభంగా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా చేసే సదు పాయం ఇందులో కల్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి ఆలయ సేవలతో పాటు రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల సేవలన్నీ కూడా ఇందులో పొందే సుదపాయం కల్పించారు.

## మన మిత్ర... ఎంతో సులువు

- సేవ్ – ముందుగా మీ మొబైల్ ఫోనులో 9552300009 మన మిత్ర పేరిట సేవ్ చేసుకోండి
- "హాయ్" – ఆ నంబరుకు "హాయ్" అని సందేశం పంపండి
- మీకు కావలసిన సేవను ఎంపిక చేసుకోండి
- వెంటనే మీకు వాట్సాప్ లో ఏఐ ఆధారిత చాట్ బాట్‌లో లభ్యమయ్యే అన్ని ప్రభుత్వ సేవల జాబితా కనిపిస్తుంది.
- అందులో మీరు ఒక సేవను ఎంపిక చేసుకోండి లేదా వాయిస్ కమాండ్స్ ను కూడా ఉపయోగించుకోవచ్చు. (ఉదాహరణకు "ఎలక్ట్రిసిటీ బిల్ పేమెంట్")
- కావాల్సిన వివరాలు పొందుపరచండి
- మీరు కోరుకున్న సేవకు సంబంధించి చాట్ బాట్ మరికొన్ని అదనపు వివరాలను అడగొచ్చు. ఉదాహరణకు మీ ఆధార్ నంబరు, మీ మొబైల్ నంబరు, లేదా సర్వీసు రిక్వెస్టు ఐడీ లాంటివి.
- ఈ వివరాలను మీరు టెక్స్ట్ రూపంలో కానీ లేదా వాయిస్ రూపంలోనైనా ఇవ్వండి
- సర్వీస్ కన్ఫర్మేషన్ పొందండి
- మీరిచ్చిన వివరాలను ఒకసారి తనిఖీ చేసిన తర్వాత, అందులో సిస్టమ్ మీకు రియల్–టైమ్ అప్డేట్స్ లేదా ఒక కన్ఫర్మేషన్ సందేశాన్ని పంపుతుంది
- మీరు జరిపిన లావాదేవీలకు సంబంధించి డిజిటల్ కాపీ లేదా రశీదును డౌన్లోడు చేసుకోండి
- వాట్సాప్ గవర్నెన్స్ లోని చాట్ బాట్ మీకు ఈ–ధ్రువీకరణ పత్రాలు, రశీదులు, లేదా అక్నాలెడ్జిమెంట్లను రూపొందించి అందజేస్తుంది.

## వ్యక్తిగత డేటా భద్రతకు డోకా లేదు

మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ప్రజలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఒక మంచి సదుపాయం. దీన్ని సక్రమంగా ఉపయోగించుకుంటే ప్రజలెవ్వరూ కూడా తమ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరగాల్సిన పని ఉండదు. ప్రజలంతా తమ సెల్‌ఫోన్లలో మనమిత్ర వాట్సాప్ నంబరు 9552300009 ను తప్పనిసరిగా సేవ్ చేసుకోవాలి. పూర్తి సురక్షితం. పౌరుల డేటాను వాట్సాప్‌తో కానీ మరే ఇతర సంస్థలతో కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోరు. వాట్సాప్ ద్వారా డౌన్లోడు చేసుకునే డిజిటల్ సర్టిఫికెట్లకు చట్టబద్ధత కూడా ఉంది.

*-ఐటీ, ఆర్టీజీ శాఖ.*



# అకాల వర్షం తడిసిన ధాన్యం

**దాచేపల్లి, మహానాడు:** పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణంలో సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా కురిసిన ఇదురు గాలులతో కూడిన ఆకాల వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. వివిధ గ్రామాల నుంచి రైతులు వరి కోతలు కోయించిన దాన్యాన్ని అమ్ముకోవడానికి దాచేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి తేమ సేతం పోవడానికి అరబెట్టారు. అకస్మాత్తుగా కురిసిన వర్షానికి వందలాది ఎకరాలలో పండించి తెచ్చిన ధాన్యం తడిసి పోవడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. పట్టలు కప్పే సమయం కూడా లేకపోవడంతో వర్షానికి ధాన్యం పూర్తిగా తడిసిపోయిందని రైతులు తెలిపారు.

# ఏపీకి 750 ఎలక్ట్రిక్ బస్సులు

**అమరావతి:** ఏపీఎస్‌ఆర్టీసీకి కేంద్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. 'పీఎం ఈ–బస్ సేవ' కింద మొదటిదశలో 750 ఎలక్ట్రిక్ బస్సులు మంజూరు చేసింది. రాష్ట్రంలోని 11 నగరాల్లో తిప్పేందుకు 9 మీటర్లు, 12 మీటర్ల పొడవు ఉండే బస్సులను పంపుతోంది. కేంద్రం పీపీపీ పద్ధతిలో ఈ ఏడాదికి 10వేల బస్సులను పలు రాష్ట్రాలకు ఇస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 1,050 బస్సులు కేటాయించాలని ఆర్టీసీ గత సెప్టెంబరులో కేంద్రాన్ని కోరింది.

# 'ఆరోగ్యశ్రీ' కొనసాగింపు

- బకాయిలు చెల్లింపునకు సీఎం హామీ

**అమరావతి, మహానాడు:** రూ.500 కోట్ల బకాయిలు తక్షణం చెల్లిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇవ్వడంతో సమ్మె విరమిస్తున్నట్టు నెట్వర్క్ ఆస్పత్రులు ప్రకటించాయి. దీంతో మంగళవారం నుంచి ఆరోగ్య శ్రీ సేవలు యథావిధిగా కొనసాగనున్నాయి. అటు ఈ నెల 10 తర్వాత ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ తో నెట్వర్క్ ఆస్పత్రుల ప్రతినిధులు చర్చలు జరపనున్నారు.



ఆకివీడు మండలంలోని కోళ్ళపర్రు గ్రామంలో రోజుకి లక్షల లీటర్ల సామర్థ్యంకల మైక్రో ఫిల్టర్ ప్రారంభించిన ఉండి ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు.

# పోలవరం-బనకచర్లతో చంద్రబాబు భగీరథ ప్రయత్నం

- చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**వినుకొండ, మహానాడు:** పోలవరం–బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టు రూపంలో ముఖ్యమంత్రి చంద్రబాబు భగీరథ ప్రయత్నానికి శ్రీకారం చుడుతున్నారని, కరవు రహిత ఆంధ్రప్రదేశ్ సాధనలో ఇది తొలి అడుగుగా ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. ప్రాజెక్టు కోసం కంపెనీల చట్టం కింద వందశాతం ప్రత్యేక వాహక సంస్థగా జలహారతి కార్పొరేషన్‌పై ఏర్పాటుపై మంగళవారం ఒక ప్రకటనలో ఆయన స్పందించారు. పల్నాడు, ప్రకాశం, రాయలసీమ ప్రాంతాల్లో తరతరాలుగా పీడిస్తోన్న కరవును తీర్చే బృహత్తర ప్రాజెక్టుగా పోలవరం–బనకచర్ల అనుసంధానం రూపుదిద్దుకుంటోందన్నారు.



అలాంటి గొప్ప లక్ష్యం సాధన కోసం జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు పల్నాడు ప్రజల తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నా రన్నారు.

## నేడు, రేపు ముంబయిలో

# మంత్రి దుర్గేష్ పర్యటన

**అమరావతి, మహానాడు:** అతిథ్య రంగంలో పెట్టుబడులే లక్ష్యంగా ఈ నెల 9,10 తేదీల్లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ముంబయిలో పర్యటించనున్నారు. ముంబయి పోవై లేక్ లో 8–10వ తేదీ వరకు జరుగుతున్న దక్షిణాసియా 20వ హొటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ వర్క్ షాప్ లో మంత్రి దుర్గేష్ పాల్గొననున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రంలో ఆతిథ్య రంగంలో పెట్టుబడుల అవకాశాలు వివరించి ఇన్వెస్టర్లను రాష్ట్రానికి ఆహ్వానించ నున్నారు. ఇన్వెస్టర్లకు మెరుగైన రాయితీలు కల్పించి పూర్తి సహకారం అందిస్తామని భరోసా కల్పించనున్నారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 09, ఏప్రిల్ 2025 ||









# నిత్యానంద కైలాసం.. రిషికొండ జగన్

◆ ఇద్దరి 'స్వర్గలోకం' - ఊహల్లో విహారం, వాస్తవంలో వికారం

(బాబు)

"కైలాసం వాళ్ళు 'హిందూ దేశం' అని బోర్డు పెట్టి, పాస్‌పోర్టులు, 'బంగారు నాణాలు' అని ఊదరగొట్టారు. కానీ, బొలీవియా వాళ్ళకి మాత్రం ఈ 'సినిమా' నచ్చలేదు. కైలాసం వాళ్ళని అక్కడి నుండి 'బయటకు గెంటేశారు'. 'అతిగా ఆశపడితే, అన్నీ అడియాసలే' అని నిరూపించారు.

ఇక మన జగన్ గారి 'రాజన్న రాజ్యం' కథ కూడా అంతే.



2019లో 'యుద్ధం-యుద్ధం' అని చెప్పి, ఆంధ్రాలో ఓట్ల 'వరద' పారించారు. 'నవరత్నాలు', 'విశ్వసనీయత' అని పెద్ద పెద్ద 'మాటలు' చెప్పారు. కానీ, 2024 ఎన్నికల్లో ప్రజలు వారి 'గలీజు'ని రద్దు చేశారు. ఇప్పుడు, జగన్ గారు శవం ఉంటే ఆంధ్రాకు వస్తారు. లేదంటే యాలహంకా ప్యాలెస్ లో పొదుగుతూ ఉంటారు.

కైలాసం వాళ్ళని బొలీవియా తరిమేస్తే, జగన్ గారు జనం ఇవ్వని ప్రతిపక్ష హోదా కావాలని అసెంబ్లీకి దుమ్మాకొట్టి యాలహంకాలో నక్కాడు.

**ఇద్దరి 'విచిత్ర' పోలికలు:**

'కాస్మిక్' కబుర్లు: కైలాసం స్వామి 'పునర్జన్మ'ని కంట్రోల్ చేస్తానన్నారు, జగన్ గారు 'రాత్రైతే ఆత్మలతో మాట్లాడుతా అని' అన్నారు. కానీ, ప్రజలు మాత్రం ఓట్లతో జగన్ 'జన్మ' మార్చేశారు!

'నోటి మాటలు కోటలు దాటుతాయి, చేతల మాటలు గడప దాటవు' అని నిరూపించారు.

'ఢిల్లీ' డ్రీమ్: కైలాసం వాళ్ళు U.N.లో ఫోటోలు దిగారు, జగన్ గారు ఢిల్లీలో మంత్రులతో సెల్ఫీలు తీసుకున్నారు. ఇప్పుడు ఇద్దరూ... 'ఫ్రేమ్' బయట! 'గాలి మేడలు కట్టినా, పునాదులు లేకపోతే కూలిపోతాయి' అని నిరూపించారు.

'భవిష్యత్తు' బడాయిలు: కైలాసం వాళ్ళు 1,000 సంవత్సరాల లీజు అన్నారు, జగన్ గారు వైజాగ్ పాలనా ఎగ్జిక్యూటివ్ రాజధాని అన్నారు. వందల కోట్లతో రిషికొండ బీచ్ వద్ద ఎంజాయ్ చెయ్యడానికి జిగేల్మనే ప్యాలస్ కట్టాడు. ఏమి చెయ్యాలి దానితో అని



తలపట్టుకొనేలా తగలెట్టాడు వందల కోట్లను.

యూఎన్ సెటప్ వేసి విద్య నుండి వైద్యం వరకు అంతా ఉచితం అని కైలాసంలో అని నిత్యానంద దగ్గర పనిచేసే మహిళలు ఏమార్చితే..

బడికి పంపితే " బడికి పంపే ప్రతి బిడ్డకూ 15 వేలు అమ్మఒడి, 45 ఏళ్లకే పెన్షన్" అని పెళ్లాం భారతితో పులివెందులలో ప్రచారం చేయించాడు జగన్ 2019లో".. తరువాత అది నమ్మి ఓటేసినవారికి నామాలు పెట్టింది కాక, అవ్వాతాతలకు పెన్షన్ 3 వేలు అని వాయిదాల పద్ధతి అని ఏమార్చాడు.

ఫలితం? ఇద్దరి 'బడాయిలు' బొక్కబోర్లా! 'అతిగా ఆశపడితే, ఏమీ మిగలదు'.

ముగింపు: కైలాసం వాళ్ళు బొలీవియాలో 'ట్రబుల్' లో పడితే, జగన్ గారు అమరావతిలో 'అపోజిషన్ సీటు' కూడా కోల్పోయారు. ఇదేనా 'విషవసనీయత? లేకపోతే, ఇద్దరి కథలూ 'మాయా లోకం' పార్ట్-2 నా? 'కథలు చెప్పడం వేరు, నిజాలు చూడటం వేరు' అని ప్రజలు నిరూపించారు.


# కాంగ్రెస్ చానెల్‌కు కూటమి 'బిగ్' ఆఫర్

◆ బిగ్ టీవీకి 59 లక్షలతో ప్రచార బాధ్యతలు
◆ జీఓ ఇచ్చిన ఏపీ ప్రభుత్వం
◆ తెలంగాణలో కాంగ్రెస్ సర్కారుపై బీజేపీ యుద్ధం
◆ కూటమిపై యుద్ధం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ టీవీకి బాధ్యతలా?
◆ ఇది తెలంగాణలో బీజేపీ ప్రయోజనాలకు విరుద్ధం కాదా?
◆ బాబుకు తెలియకుండా నిర్ణయాలు తీసుకుంటుంది ఎవరు?
◆ బీజేపీ మనోభావాలు పరిగణనలోకి తీసుకోరా?
◆ రేపు తెలంగాణ బీజేపీ నేతలు విమర్శిస్తే ఎలా?
◆ సోషల్‌మీడియాలో వెల్లువెత్తుతున్న విమర్శలు

(మార్తి సుబ్రహ్మణ్యం)

అది తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ అధికార చానెల్. ఆ పార్టీ ప్రయోజనాల కోసమే పుట్టిన చానెల్. ఇంకా చెప్పాలంటే.. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆశీస్సులతో పుట్టిన టీవీ చానెల్ అన్నది ప్రచారం. మిగిలిన చానెళ్ల మాదిరిగానే.. తన పార్టీ ప్రత్యర్థులను విమర్శించడమే కాదు. తన పార్టీ- ప్రభుత్వాన్ని జనంలోకి తీసుకు వెళ్లడమే దాని లక్ష్యం. తప్పు లేదు. ఈ మాదిరిగా దేశం, రాష్ట్రాల్లో.. చాలా చానెళ్లు, పత్రికలు, యూట్యూబులు, వెబ్‌సైట్లు పనిచేస్తున్నాయి. ఆ చానెళ్లు నిర్వహించే పార్టీలు అధికారంలోకి వస్తే వాటికి ప్రకటనల పండుగే.

తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలో ఉంటే.. నమస్తే తెలంగాణ పత్రిక, టీ న్యూస్ చానెల్‌కు ప్రభుత్వ ప్రకటనల వరద వస్తుంది. అధికారంలో లేకపోతే ఏమీ ఉండదు. ఏపీలో వైసీపీ అధికారంలో ఉంటే, సాక్షికి వందల కోట్ల ప్రకటనల పండగ. టీవీ 9, ఎన్టీవీకి సేమ్ టు సేమ్. అధికారం లేకపోతే ఏమీ ఉండదు. ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ 5కి టీడీపీ అధికారంలో ఉంటేనే ప్రకటనల వర్షం. లేకపోతే ఉండవు. ఇవన్నీ అందరికీ తెలిసిన బహిరంగ ర హస్యాలే.



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

General Administration (I&PR) Department – M/s Pravasa Media LLP (M/s Big TV) - Administrative sanction for an amount of Rs.59,00,000/- (Rs 50,00,000/- + GST @ 18% Rs.9,00,000/-) (Rupees Fifty nine lakhs only) for production of content and telecast them through M/s Pravasa Media LLP (M/s Big TV) - Orders - Issued.

GENERAL ADMINISTRATION (I&PR) DEPARTMENT

G.O.RT.No. 665 Dated: 07-04-2025

Read:

From the Director, Information & Public Relations, A.P., Vijayawada, e-file bearing Computer No. 2712703.

<<<>>>

ORDER:

In the circumstances reported by the Director, Information & Public Relations, A.P., Vijayawada in the reference read above, Government after careful examination of the matter, hereby accord Administrative sanction for an amount of Rs.59,00,000/- (Rs 50,00,000/- + GST@18% Rs.9,00,000/-) (Rupees Fifty nine lakhs only) for production of content and telecast them through M/s Pravasa Media LLP (M/s Big TV) for highlighting the Govt. Schemes and to create awareness among the public.

2. The above expenditure shall meet from the available Budget of I&PR under 260/262 – Electronic Media head of Account.

3. The Director, Information & Public Relations, A.P., Vijayawada shall take further necessary action accordingly.

4. This order issues with the concurrence of Finance (FMU.GAD.II) Department vide their U.O.No. FMU0ASD (GAD 2)/2/2025, Dated: 03.04.2025 (C.No: 2777103).

MUKESH KUMAR MEENA
PRINCIPAL SECRETARY TO GOVERNMENT (POLITICAL)

To
The Director, Information & Public Relations, A.P., Vijayawada.
The Pay & Accounts Officer, A.P., Mangalagiri.
The Accountant General, Andhra Pradesh, Vijayawada.
Copy to:
OSD to the Hon'ble Minister (I&PR).
PS to the Hon'ble Minister (Finance).
PS to the Principal Secretary to Government (Political).
The Finance (FMU.GAD.II) Department.
Sc/Sf (2712703)

//FORWARDED :: BY ORDER//

SECTION OFFICER

తెలంగాణలో రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ సారథ్య బాధ్యతలు తీసుకున్న తర్వాత, సోషల్‌మీడియా విభాగాన్ని పటిష్టం చేశారు. అప్పటికే ఆయకంటూ సొంత సోషల్‌మీడియా దళం ఉండనే ఉంది. ఇక పీసీసీ చీఫ్ అయిన తర్వాత.. తన రాజకీయ ప్రత్యర్థులైన బీఆర్ఎస్, బీజేపీపై విరుచుకుపడుతూ, కాంగ్రెస్‌ను జనంలోకి తీసుకువెళ్లేందుకు రేవంత్ సొంత మీడియా బృందం సక్సెస్ అయిందన్నది నిష్ఠుర నిజం.

ఆ తర్వాత దానిని మరింత వ్యవస్థీకృతం చేసేందుకు 'బిగ్ టీవీ'ని తెరపైకి తీసుకువచ్చారని, దానికి రేవంత్ ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయన్నది బహిరంగంగా జరిగిన చర్చనే. ఆ ప్రకారంగా.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి సొంత మీడియా లేని లోటును ఆ టీవీ తీర్చింది. మరికొన్ని మీడియా ఏజెన్సీలూ కాంగ్రెస్-రేవంత్ ప్రచారం కోసం 'కనిపించని నాలుగో సింహం'లా, రంగంలో ఉన్న విషయం తెలిసిందే.

చాలాకాలం నుంచి ఆ చానెల్ తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీపై విరుచుకుపడుతోంది. వారి విధానాలను తూర్పారపడుతూ, కాంగ్రెస్‌ను జనంలోకి తీసుకువెళుతోంది. ప్రధానంగా ఎన్డీఏ కూటమికి నాయకత్వం వహిస్తున్న బీజేపీపై ఒంటికాలితో లేస్తు, కాషాయపార్టీకి తలనొప్పిలా మారింది. ఇటీవల పాస్టర్ ప్రవీణ్ మృతి వ్యవహారాన్ని చర్చ లాంటి రచ్చతో, ఆ వ్యవహారాన్ని అగ్రస్థానంలో నిలబెట్టడంలో సక్సెస్ అయింది. ఫలితంగా తెలంగాణలో కూడా క్రైస్తవులు రోడ్డెక్కి, ఆంధ్రాలో జరిగిన పాస్టర్ మృతిపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఆంధ్రాలో ఆ చిచ్చు ఇంకా చల్లారడం లేదు.

అలాంటి కాంగ్రెస్ పార్టీ అనుకూలముద్ర ఉన్న చానెల్‌కు.. ఎన్డీఏ కూటమి అధికారంలో ఉన్న ఏపీ ప్రభుత్వం, తన ప్రభుత్వ ప్రచారానికి 59 లక్షలు కేటాయిస్తు, ఉత్తర్వులు జారీ చేయడం చర్చనీయాంశ మయింది. ఒకవైపు తెలంగాణలో బీజేపీపై విరుచుకుపడుతున్న చానెల్.. అదే బీజేపీ భాగస్వామిగా ఉన్న ఏపి ప్రభుత్వం 59 లక్షల




రూపాయలు ప్రచారం కోసం ఇవ్వడం ఆశ్చర్యమే.

నిజానికి ఇలాంటి కీలక నిర్ణయాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తెలిసి జరగాలి. లేదా ఆయన తర్వాత బాధ్యతలు నిర్వహిస్తున్న మంత్రి లోకేష్‌కయినా తెలియాలి. మరి వారిద్దరికీ తెలిసే ఈ జీఓ వచ్చిందంటే నమ్మటం కష్టమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సాధారణంగా చిన్న చిన్న అంశాలనే ఒకటికి పదిసార్లు రాజకీయ కోణంలో ఆలోచించే చంద్రబాబునాయుడు, ఇలాంటి నిర్ణయాలు ఆమోదించరన్నది పార్టీ వర్గాల వాదన. అసలు ఇది ఏ స్థాయిలో నిర్ణయం తీసుకున్నారో అర్థం కావడం లేదంటున్నారు.

కాగా బిగ్ టీవికి ప్రచార బాధ్యతలు అప్పగిస్తూ ఇచ్చిన జీఓ కాపీ.. ఉదయం నుంచీ సోషల్‌మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. తెలంగాణలో బీజేపీ యుద్ధం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి మద్దతుదారుగా ప్రచారంలో ఉన్న టీవీ చానెల్‌కు, ఈ బాధ్యత ఎలా ఇస్తారు? బాబుకు తెలియకుండా ఈ నిర్ణయం ఎలా తీసుకున్నారు? ఇది బీజేపీని మనస్తాపానికి గురిచేస్తుందన్న కనీస రాజకీయ స్పృహ కూడా లేదా? కూటమికి బద్ధ శత్రువైన కాంగ్రెస్ పార్టీ మద్దతుదారైన చానెల్‌కు ప్రచారం కోసం 59 లక్షల రూపాయలు కేటాయించడం ద్వారా ఏం సంకేతాలు పంపిస్తున్నారు? రేపు తెలంగాణ బీజేపీ నేతలు దీనిని విమర్శిస్తూ, మీడియాకెక్కితే అప్పుడు తలదించుకోవలసింది ఎవరు? అంటూ విరుచుకుపడతున్నారు.

ఈ సందర్భంలో వారు గతంలో జగన్ ప్రభుత్వం ప్రచారం కోసం రెండు మీడియా సంస్థలకు కోట్ల రూపాయలు కట్టబెట్టిన వైనాన్ని గుర్తు చేస్తున్నారు.

గతంలో ఇండియాటుడే, టైమ్స్‌కు జగన్ ప్రభుత్వం కోట్ల రూపాయలు ప్రచారానికి కేటాయించిన ప్పుడు మనం విమర్శించిన విషయం మర్చిపోతే ఎలా? ఇప్పుడు మనమే ఆ పనిచేస్తే, ఇక మనకూ జగన్‌కూ తేడా ఏముంటుంది? మనమూ జగన్ దారిలోనే నడుస్తున్నామని క్యాడర్, జనం అనుకునే ప్రమాదం లేదా? అంటూ పసుపు సైనికులు, సోషల్‌మీడియాలో కామెంట్లు పెడుతున్నారు. ఇదిలాఉండగా, మరో చానెల్‌కూ మరో 50 లక్షల రూపాయలతో ప్రచార బాధ్యతలు అప్పగించేందుకు రంగం సిద్ధమయిందన్న వార్తలు వినిపిస్తున్నాయి.

# ప్రపంచం చూపు.. భారత్ వైపు

◆ పెరుగుతున్నఎకనామిక్ గ్రోత్
◆ 2047కి అగ్రస్థానంలో భారత్
◆ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్
◆ విజయవాడ స్టాలిన్ సెంట్రల్ మాల్‌లో పాస్‌పోర్ట్ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి

**విజయవాడ:** ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసే విధంగా ఎకనామిక్ గ్రోత్ వేగంగా పెరుగుతోందని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ చెప్పారు. గ్లోబల్ ఎకానమీలో మూడో స్థానంలో ఉన్న భారత్, వికసిత్ భారత్ లో భాగంగా 2047 కి అగ్రస్థానంలోకి వస్తుందన్నారు.

ప్రధాని మోడీ ముందుచూపు సంస్కరణల కారణంగా అభివృద్ధిలో పరుగులు తీస్తున్నామని, అందుకే భారత్ లో పెట్టుబడి పెట్టేందుకు విదేశీ పెట్టుబడులు పెద్ద ఎత్తున తరలివస్తున్నట్లు చెప్పారు. వృద్ధిరేటులో గుజరాత్ తో పాటు ఏపీ ముందంజలో ఉందన్న ఆయన ఎన్డీఏ సాధ్యంలో ఏపీ మరింత పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

విజయవాడలో స్టాలిన్ సెంట్రల్ మాల్‌లో పూర్తి స్థాయిలో ఆధునీకరించిన పాస్ పోర్ట్ సేవా కేంద్రాన్ని కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్, ఎంపీ కేసినేని శివనాద్, ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, బోండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ప్రజలకు సేవ చేయడానికే ఉన్నారనీ, ప్రజల సమస్యలు పరిష్కారం కోసం తాము ఎప్పుడూ పనిచేస్తూ ఉంటామన్నారు.



పాస్ పోర్ట్ సేవా కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తు న్నట్లు చెప్పారు. ఇటీవల యువత అవసరాలను దృష్టిలో ఉంచుకుని అనేక సేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు. దేశంలోనే చాలా రాష్ట్రాల్లో అనేక అవకాశాలు ఉన్నాయనీ, హార్డ్ వర్కు చేసే వారికి ఎప్పుడూ అవకాశాలు ఉంటాయన్నారు.

ప్రస్తుతం ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూసిందంటే ప్రధాని మోడీనే కారణమన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, ఐటి పరంగా కూడా దేశం అభివృద్ధి చెందిందనీ, మోడీ నాయకత్వాన్ని, ఆయన పనితీరును ప్రపంచ దేశాలు ప్రశంసిస్తున్నాయనీ తెలిపారు. మనం అమలు చేస్తున్న టెక్నాలజీని ఇతర దేశాలు ఆదర్శంగా తీసుకున్నాయనీ, ప్రపంచంలో మన దేశం గ్లోబల్ ఎకానమీ పరంగా మూడో స్థానంలో నిలిచామని చెప్పారు.

గుజరాత్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు వృద్ధి రేటులో ముందంజలో ఉన్నాయనీ, గుంటూరు టూ జర్మనీ, నెల్లూరు టూ న్యూయార్క్ వరకు ప్రపంచం మొత్తం మన వాళ్లు ఉన్నారన్నారు. రీజనల్ పాస్ పోర్ట్ కార్యాలయం లోనే ప్రింటింగ్, ఇతర అన్ని రకాల సేవలు ఇక్కడ నుంచే అందిస్తారనీ, రోజులు ఐదు వందల దరఖాస్తులు నుండి వెయ్యి దరఖాస్తు లకు పెరిగాయనీ తెలిపారు.

సెంట్రల్ పాస్పోర్ట్ కార్యాలయం కోసం రెండు ఎకరాలు కేటాయించిన సీఎం చంద్రబాబు నాయుడుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.





# మన విద్యార్థులకు చేయూతనివ్వండి

◆ కెనడాలోని తెలుగు సీఈవోలకు ఆచార్య యార్లగడ్డ విజ్ఞప్తి

**టొరంటో (కెనడా):** కెనడాలోని తెలుగు విద్యార్థులు ఉపకార వేతనాలు, ఉద్యోగాల విషయంలో ఎదుర్కొంటున్న సంక్షోభ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, వారికి చేయూతనివ్వాలని కెనడాలోని వివిధ సంస్థల తెలుగు సీఈవోలకు విశ్వ హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు, పద్మభూషణ్ పురస్కార గ్రహీత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

టొరంటో నగరంలోని బంజారా ఇండియా రెస్టారెంట్‌లో పలువురు తెలుగు సీఈవోలతో సమావేశమైన యార్లగడ్డ, ట్రంప్ అమెరికా అధ్యక్షుడైన తర్వాత అమెరికా-కెనడా, కెనడా-భారత సంబంధాలలో వచ్చిన మార్పుల కారణంగా తెలుగు విద్యార్థులు అనేక సవాళ్లను ఎదుర్కొంటు న్నారన్నారు. కెనడాలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నారని, తెలుగు సంఘాలతో చర్చించి, విద్యార్థులకు ఉపకార వేతనాలు, పార్ట్ టైం ఉద్యోగాలు, అర్హతలున్న వారికి శాశ్వత ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు సమస్యపై అవగాహన ఉందని, విద్యార్థులకు సహాయం చేయడానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. గతంలో చదువుకోసం వచ్చిన తెలుగువారిలో 80 శాతం మంది వర్క్ పర్మిట్ తో ఉద్యోగాలు పొందే వారు ఉండేవారని, అయితే ప్రస్తుతం ఈ సంఖ్య 20 శాతానికి పడిపోయిందని పేర్కొన్నారు.

చాలామంది విద్యార్థులు తమ భవిష్యత్తుపై అనిశ్చిత పరిస్థితిలో ఉన్నారని, వారికి సహాయం చేయడానికి తాము ముందుంటామని ఆ సంస్థల ప్రతినిధులు హామీ ఇచ్చారు. భారత సాంస్కృతిక రాయబారిగా కెనడాలో పనిచేసిన సమయంలో ఆచార్య యార్లగడ్డ ఏర్పరచుకున్న సంబంధాల వల్ల ఈ చర్చలు ఫలవంతంగా సాగాయి.

ఈ సందర్భంగా "నమస్తే కెనడా" పత్రిక అధినేత , ప్రముఖ హిందీ సాహితీవేత్త శరణ్ ఘయ్, తెలుగు ఖతులు (ఫాంట్లు) రూపొందించిన తొలి విదేశాంధ్రులలో ఒకరైన రచయిత శ్రీకృష్ణ దేశికాచార్యులను ఆచార్య యార్లగడ్డ విశ్వ హిందీ పరిషత్ తరఫున సత్కరించారు. విండ్సర్ నగరంలో కెనడాలో అతిపెద్ద టాక్స్ కన్సల్టింగ్ సంస్థలలో ఒకటైన 8 నగరాలలో కార్యాలయాలు కలిగిన లిబర్టీ టాక్స్ కు చెందిన తెలుగు ప్రముఖులు సూర్య బెజవాడ, విశాల్ బెజవాడలను కలిసి అక్కడి తెలుగు విద్యార్థులకు సహాయంగా నిలవాలని కోరారు.

ఈ సమావేశాల నిర్వహణ బాధ్యతలను బంజారా ఇండియా రెస్టారెంట్ అధిపతి వీరెళ్ళ రాజేష్, మారియట్ హొటల్స్‌లో బాధ్యతలు నిర్వహిస్తున్న పొతకమూరి భానుకుమార్ చేపట్టారు.

# మార్క్ శంకర్‌కి ప్రాణాపాయం లేదు

◆ కాళ్లు చేతులకు కాలిన గాయాలయ్యాయి
◆ ఊపిరితిత్తుల్లో పొగ చేరడంతో బ్రాంకోస్కోపీ చేస్తున్నారు
◆ ప్రమాదంలో చిన్నారి మృతి చెందడం, 30 మంది చిన్నారులు గాయపడడం కలచివేసింది
◆ ప్రాణాలకు తెగించి చిన్నారులను కాపాడిన భవన నిర్మాణ కార్మికులకు కృతజ్ఞతలు
◆ కష్టకాలంలో అండగా నిలచిన గౌరవ ప్రధాని మోదీకి, సీఎం చంద్రబాబు తోపాటు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు
◆ హైదరాబాద్‌లో మీడియాతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**హైదరాబాద్:** 'సింగపూర్‌లో వేసవి శిక్షణ తరగతులకు వెళ్ళిన నా రెండవ కుమారుడు మార్క్ శంకర్- అక్కడ తరగతి గదిలో జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడ్డాడ'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివ పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఈ రోజు ఉదయం సింగపూర్ లో ఈ అగ్ని ప్రమాద ఘటన చోటు చేసుకుందన్నారు.

అరకు పర్యటనలో గిరిజన గ్రామాల సందర్శనకు వెళ్ళిన సమయంలో మంగళవారం ఉదయం నాకు ఫోన్ కాల్ వచ్చింది. అగ్నిప్రమాదం జరిగిన విష యాన్ని నా భార్య అన్నా తెలిపారని చెప్పారు. ప్రమాదం చిన్నదే అని మొదట భావించానని, అయితే ప్రమాదంలో ఒక చిన్నారి మృతి చెందడంతో పాటు 30 మంది గాయాల పాలవ్వడం తీవ్రంగా కలచి వేసిందన్నారు.

చిన్నారి మార్క్ శంకర్‌కి కూడా చేతులు, కాళ్లపైన గాయాలయ్యాయి. అగ్ని ప్రమాదంలో దట్టమైన పొగ పీల్చడంతో ఊపిరితిత్తులతోకి పొగ చేరినట్టు వైద్యులు ధృవీకరించినట్టు చెప్పారు. దీని నిమిత్తం ప్రస్తుతం బ్రాంకోస్కోపీ జరుగుతోందని, ప్రాణానికి ఎలాంటి ప్రమాదం లేదని డాక్టర్లు చెప్పినట్టు పవన్ కళ్యాణ్ తెలిపారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ లోని తన నివాసం వద్ద మీడియాతో పవన్ కళ్యాణ్ మాట్లాడారు.

ఆయన మాట్లాడుతూ "ప్రమాదం జరిగిన విషయాన్ని మొదట గుర్తించి పిల్లలను కాపాడిన భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యేక కృతజ్నతలు. వెంటనే స్పందించి చాలా మంది పిల్లల ప్రాణాలను వారు కాపాడగలిగారు. పిల్లలు తరగతి గదులకు వెళ్లి సురక్షితంగా తిరిగి వస్తారని తల్లిదండ్రులు ఎదురుచూస్తూ ఉంటాం. ఇలాంటి బాధాకరమైన వార్తలు వినాల్సి వచ్చినప్పుడు చాలా బాధ కలుగుతుంది.

ఏడేళ్ల మార్క్ శంకర్ కు ప్రమాదంలో చిన్న గాయాలు అయినప్పటికీ ఊపిరితిత్తుల్లో పొగ చేరడంతో అది దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు కారణం కావచ్చు. ఈ ప్రమాదంలో ఓ చిన్నారి మృతి చెందడం విచారకరం. వారి తల్లిదండ్రులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను.

ఈ రోజు నా పెద్ద కుమారుడు అకీరానందన్ పుట్టిన రోజు. దురదృష్టవశాత్తు ఈ రోజు నా చిన్న



కుమారుడికి గాయాలు అవడం బాధాకరం. విషయం తెలిసిన వెంటనే ప్రధాని కార్యాలయం నుంచి ఫోన్ వచ్చింది. ప్రధాని నరేంద్ర మోదీగా మాట్లాడి మార్క్ ఆరోగ్యం గురించి వాకబు చేశారు. వెంటనే సింగపూర్ లో తగు వైద్య ఏర్పాట్లు చేయాలని భారత హై కమిషనర్ కి ఆదేశాలిచ్చారు. మోదీ కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

అరకులో ఉండగా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసు కున్నారు. అవసరం అయిన సాయం అందించేందుకు ముందుకు వచ్చారు. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు.

ఆపద సమయంలో వెంటనే స్పందించి నిండు మనసుతో మార్క్ శంకర్ బాగుండాలని అభిలషించిన రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ కి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడుకి, కిషన్ రెడ్డికి, బండి సంజయ్, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి కి, ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు గారికి, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్ కి, అనిత కి, కింజారపు అచ్చన్నాయుడు కి, నాదెండ్ల మనోహర్ కి, దుర్గేష్ కి, తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్ కి, హరీష్ రావు కి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, సహచర సినీ నటులు, సినీ ప్రముఖులు తమ ఆకాంక్ష వ్యక్తం చేశారు. వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. పార్టీ నేతలు, శ్రేణులు మార్క్ త్వరగా కోలుకోవాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. వారందరికీ నా కృతజ్ఞతలు.

ఈ రోజు రాత్రికి కుమారుడి వద్దకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నాను. తిరిగి వచ్చిన అనంతరం గిరిజన ప్రాంతాల్లో మిగిలిన పర్యటన పూర్తి చేస్తాను" అని చెప్పారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 09, ఏప్రిల్ 2025 ‖



## ఓదెల 2' మైండ్ బ్లోయింగ్ ట్రైలర్

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. ఈ చిత్రాన్ని గ్రాండ్ పాన్-ఇండియా స్థాయిలో రూపొందిస్తున్నారు, సంపత్ నంది కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్ రైటర్ గా మల్టిపుల్ రోల్స్ లో వర్క్ చేశారు.అలాగే డైరెక్షన్ సూపర్ విజన్ ని అందిస్తున్నారు. అశోక్ తేజ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్స్ పై డి. మధు నిర్మిస్తున్నారు. టీజర్, మిగతా ప్రమోషనల్ కంటెంట్ కి ఇప్పటికే అద్భుతమైన స్పందన వచ్చింది. ఈరోజు, ముంబైలో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఈ ట్రైలర్ పవర్ ఫుల్ వాయిస్‌ఓవర్‌తో ప్రారంభమవుతుంది, ఇది ఓదెల గ్రామంపై పొంచి ఉన్న ముప్పుకు సూచిస్తోంది. ఇది ఒక దుష్ట శక్తి గురించి చెబుతుంది. విధ్వంసక శక్తిని విడుదల చేయడానికి సరైన క్షణం కోసం వేచి ఉంది. చెడు శకునాలు కనిపించడం ప్రారంభించగానే, గ్రామస్తులు భయంతో మునిగిపోతారు, చీకటి నెమ్మదిగా తమ జీవితాలను ఆవరిస్తోందని గ్రహిస్తారు. పెరుగుతున్న ఈ భయం మధ్యలో ఒక నాగ సాధువు వస్తోంది. అచంచలమైన దృఢ సంకల్పంతో ఆమె చెడును ఎదుర్కోవాలని ప్రతిజ్ఞ చేస్తుంది, మంచి, చెడు శక్తుల మధ్య ఒక ఎపిక్ వార్ ని ప్రామిస్ చేస్తోంది. మేకర్స్ బిగ్ స్టొరీ ని బిగ్ స్కేల్ లో ప్రజెంట్ చేశారు. సంపత్ నంది రైటింగ్ ఎక్స్ ట్రార్డినరీ గా వుంది, అశోక్ తేజ బిగ్ కాన్వాస్ పై అద్భుతంగా ప్రజెంట్ చేశారు. కథాంశాన్ని రివిల్ చేయడంతో పాటు, ట్రైలర్ ప్రధాన పాత్రలను కూడా పరిచయం చేస్తుంది. ప్రతి పాత్రకు ప్రాముఖ్యత వుంది.





## తల్లీకొడుకుల అనుబంధంలో 'ముచ్చటగా బంధాలే'

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఫస్ట్ సింగిల్ నయాల్ది సాంగ్ హిట్ అయ్యింది. మేకర్స్ ఇప్పుడు సెకండ్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు. 'అర్జున్ S/O వైజయంతి' సెకండ్ సింగిల్ 'ముచ్చటగా బంధాలే' సాంగ్ ఏప్రిల్ 9న రిలీజ్ కానుంది. చిత్తూరు శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజ్ మైదానంలో గ్రాండ్ ఈవెంట్ లో సాంగ్ ని లాంచ్ చేయనున్నారు. మదర్ అండ్ సన్ బాండింగ్ ని బ్యూటీఫుల్ ప్రజెంట్ చేసిన సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం సినిమా ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్ లో జరుగుతున్నాయి. శ్రీరామ నవమి సందర్భంగా స్పెషల్ ఇంటర్వ్యూ చేశారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మూవీ వండర్ ఫుల్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని హామీ ఇస్తుంది. సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి బి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం, రామ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ తమ్మిరాజు, స్క్రీన్‌ప్లే శ్రీకాంత్ విస్సా. ఈ సినిమా ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది.

## 'జాక్' వాట్ హ్యాపెండ్



సిద్ధు జొన్నలగడ్డ ఈ పేరు తెలియనివారుండరు. అందులోనూ యూత్ అయితే సిద్ధుకి ఫుల్ అడిక్ట్ అయిపోయారని చెప్పాలి. టిల్లు సిరీస్ చిత్రాల తర్వాత ఆయన అప్ కమింగ్ సినిమాలపై మూవీ లవర్స్ ఫోకస్ పడింది. అదే సమయంలో ఇప్పుడు సిద్ధు.. జాక్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్న సంగతి తెలిసిందే. ఏప్రిల్ 10వ తేదీన రిలీజ్ కానుందీ చిత్రం. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహించిన జాక్ లో బేబీ బ్యూటీ వైష్ణవి చైతన్య హీరోయిన్ గా నటించారు. అయితే ఇప్పటి వరకు మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ అందుకుంది. రీసెంట్ గా ట్రైలర్ చూస్తే కూడా ఓ బజ్ క్రియేట్ అయింది. సిద్ధు, భాస్కర్ మార్క్ క్లియర్ గా కనిపించాయి. కావాల్సినంత ఫన్ ఉంది. మొన్న టిల్లు స్క్వేర్ కు ఎలాంటి బజ్ నెలకొందో మనం చూశాం. కానీ ఇప్పుడు జాక్ మూవీ విషయంలో అలాంటిదేం లేదు. ఇంకా మూవీ రిలీజ్ కు రెండు రోజులే ఉన్నాయి. ప్రస్తుతానికి జాక్ మూవీ ఫీవర్.. ఆడియన్స్ లో కనిపించడం లేదు. అయితే అందుకు కారణాలివేనని కొందరు నెటిజన్లు సోషల్ మీడియాలో విశ్లేషిస్తున్నారు. సినిమాలో పాకిస్తాన్ తీవ్రవాదులను పట్టుకునే పాయింట్ ఉన్నట్లు ట్రైలర్ ద్వారా అర్థమైంది. ఆ పాయింట్ పై ఇప్పటికే కొందరు డైరెక్టర్స్ సినిమాలు చేశారు. ఇప్పుడు భాస్కర్ కూడా అదే పాయింట్‌ను తీసుకున్నారు. కానీ దానికి తన మార్క్ ఎంటర్‌టైన్మెంట్ యాడ్ చేసి కొత్తగా మూవీ తీసినట్లు తెలుస్తోంది. అయితే ఆ విషయం ఇంకా మాస్ పీపుల్‌కు రీచ్ అవ్వలేదని నెటిజన్లు కామెంట్లు పెడుతు న్నారు. సిద్ధు గత సూపర్ హిట్ మూవీస్ డీజే టిల్లుకు నేహా శెట్టి, టిల్లు స్క్వేర్ కు అనుపమ పరమేశ్వరన్ గ్లామర్ ప్లస్ అయ్యిందని గుర్తు చేస్తున్నారు ఇప్పుడు జాక్‌లో వైష్ణవి చైతన్య గ్లామర్ అంతగా ఉన్నట్లు తెలియడం లేదని, అందుకే యూత్ లో మూవీ ఇంకా స్పీడ్‌గా రీచ్ అవ్వలేదని అభిప్రాయపడుతున్నారు.



## అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో భారీ చిత్రం

భారతదేశ సినీ ప్రేమికులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ అభిమానులు ఎదురుచూస్తున్న అత్యంత సన్సేషనల్ కాంబో అల్లు అర్జున్, స్టార్ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో సన్ పిక్చర్స్ సంస్థ నిర్మించనున్న అత్యంత భారీ చిత్రం, సన్సేషనల్ చిత్రం ప్రకటన అధికారికంగా వచ్చేసింది. స్టార్ డైరెక్టర్ అట్లీ ఫస్ట్ తెలుగు సినిమా ఇది. కాగా ఏప్రిల్ 8 (నేడు) ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా సన్‌పిక్చర్స్ సంస్థ ఈ భారీ ప్రకటనను ఎంతో ప్రస్టేజియస్‌గా విడుదల చేసింది. ఇండియన్ సినిమా పరిశ్రమనలొ నూతన ఉత్తేజాన్ని నింపిన ఈ భారీ ప్రాజెక్ట్‌ను ప్రముఖ ఎంటర్టైన్‌మెంట్ సంస్థ సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ సమర్పణలో పాన్ ఇండియా స్థాయిలో రూపొందనున్న అంతర్జాతీయ ప్రాజెక్ట్ ఇది. లాస్ ఏంజెల్స్‌లోని ఓ స్టూడియోలో ప్రత్యేకంగా హీరో అల్లు అర్జున్, హాలీవుడ్ టెక్నిషియన్స్, దర్శకుడు అట్లీలపై చిత్రీకరించిన ఓ ప్రత్యేక వీడియో ద్వారా ఈ అనౌన్స్‌మెంట్‌ను చేసి అందరిని సంభ్రమశ్చర్యాలకు గురిచేశారు. ఇప్పటివరకు టైటిల్ ఖరారు కాని ఈ పాన్-ఇండియా చిత్రంతో, మూడుముఖ్యమైన సృజనాత్మక శక్తులు ఏకమవుతున్నాయి: భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాల దర్శకుడు అట్లీ పుష్ప చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా అభిమానుల్ని సంపాదించి, ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు పురస్కారం పొందిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌బీ మరియు భారతదేశంలోని అగ్రగణ్య మీడియా సంస్థలలో ఒకటైన సన్ టీవీ నెట్‌వర్క్‌కు చెందిన సన్ పిక్చర్స్. ప్రస్తుతం ప్రాజెక్ట్ A22 x A6గా పిలవబడుతున్న ఈ చిత్రం, భారతీయ విలువలతో కూడిన కథనంతో కూడిన ఓ భారీ ఎమోషనల్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. అంతర్జాతీయ స్థాయిలో ఆకర్షణ కలిగించేలా రూపొందించనున్న ఈ సినిమా, భావోద్వేగాలు, మాస్ యాక్షన్, పెద్ద స్కేలు నిర్మాణంతో ఓ చారిత్రక సినిమాగా నిలవనుందని చెప్పబడుతోంది.

## 'చెరసాల' అన్ని వర్గాల ప్రేక్షకులని ఆకట్టుకునేలా ఉంటుంది



ఎస్ రాయ్ క్రియేషన్స్ బ్యానర్ మీద కత్రి అంజమ్మ సమర్పణలో కత్రి అంజమ్మ, శికార నిర్మాతలుగా రామ్ ప్రకాష్ గున్నం హీరోగా నటిస్తూ, తెరకెక్కించిన చిత్రం 'చెరసాల'. ఈ చిత్రంలో శ్రీజిత్, నిష్కల, రమ్య వంటి వారు నటించారు. ఈ మూవీ ఏప్రిల్ 11న రాబోతోంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ సోమవారం నాడు మీడియా ముందుకు వచ్చింది. ఈ మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. డైరెక్టర్, హీరో రామ్ ప్రకాష్ గున్నం మాట్లాడుతూలి .. 'మంచి కాన్సెప్ట్‌తో చెరసాల చిత్రం రాబోతోంది. కథ చెప్పిన వెంటనే నిర్మాతలు ఒప్పుకున్నారు. శ్రీజిత్, నిష్కల అద్భుతంగా నటించారు. మంచి టీం ఉంటేనే మంచి సినిమాను తీయగలుగుతాం. ఓ బంధం ఎలా ఉండాలి? రిలేషన్ షిప్‌లో ఎలా ఉండాలి? ఎలా ఉండకూడదు అనే పాయింట్‌ను చూపించాను. మంచి ఎమోషన్స్‌తో పాటుగా చక్కని వినోదం కూడా ఉంటుంది. అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేలా మా చెరసాల చిత్రం ఉంటుంది. ఏప్రిల్ 11న రాబోతోన్న మా సినిమాను అందరూ చూడండి' అని అన్నారు. హీరో శ్రీజిత్ మాట్లాడుతూలి .. 'చెరసాల సినిమాను సపోర్ట్ చేసేందుకు వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. నేను తెలుగులోనే డబ్బింగ్ చెప్పాలని ప్రయత్నించాను. కానీ అది కుదరలేదు. సినిమా అద్భుతంగా వచ్చింది. ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. మా దర్శకుడు ఈ చిత్రంమీద నాలుగేళ్లు ఫోకస్ పెట్టాడు. మధ్యలో ఇతర ఆఫర్లు వచ్చినా కూడా మా సినిమా మీదే దృష్టి పెట్టాడు. నేను కన్నడలో ఇది వరకు సినిమాలు చేశాను. నన్ను నమ్మి మా దర్శకుడు నాకు అవకాశం ఇచ్చారు. ఇలాంటి మంచి చిత్రాలు మరిన్ని రావాలి. మా సినిమా ఏప్రిల్ 11న రాబోతోంది. అందరూ చూసి ఆదరించండి' అని అన్నారు.

## ఏప్రిల్ 18న 'జగమెరిగిన సత్యం'

అమృత సత్యనారాయణ క్రియేషన్స్ ప్రొడక్షన్ నెంబర్ 1 గా తెరకెక్కిన చిత్రం జగమెరిగిన సత్యం. అచ్చ విజయ భాస్కర్ నిర్మించిన ఈ చిత్రానికి తిరుపతి పాలే దర్శకత్వం వహించారు. అవినాష్ వర్మ ఆద్య రెడ్డి, నీలిమ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్ర షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి చేసుకొని ఏప్రిల్18న థియేటర్స్ లో గ్రాండ్ గా విడుదల కాబోతోంది. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో తెలంగాణ నేపద్యంలో 1994 లో జరిగిన ఒక యదార్థ సంఘటన ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు దర్శకుడు తిరుపతి పాలే. ఖర్చుకు ఎక్కడా వెనకాడకుండా నిర్మాత అచ్చ విజయ భాస్కర్ సినిమాను గ్రాండ్ గా నిర్మించారు. సురేష్ బొబ్బిలి అందించిన ఈ చిత్ర పాటలకు మంచి స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా హీరో ఆకాష్ జగన్నాథ్ మాట్లాడుతూ... జగమెరిగిన సత్యం టైటిల్ బాగుంది. సాంగ్స్ ప్రోమోస్ బాగున్నాయి. మంచి కథ కథనాలతో వస్తోన్న ఈ సినిమా తప్పకుండా విజయం సాధించాలని కోరుకుంటున్నాను. సినిమా సక్సెస్ అయ్యి చిత్ర యూనిట్ అందరికి మంచి గుర్తింపు తెచ్చిపెట్టాలని ఆశిస్తున్నాను అన్నారు. ఏప్రిల్ 18న ఈ సినిమాను అందరూ థియేటర్స్ లో చూసి ఆదరించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.



Published by Bodepudi Venkata Subbarao Managing Director on behalf of Mahanadu Media pvt ltd Editor: Marthi Subrahmanyam Phone: 9705311144